# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 07, జూలై 2025 16 పేజీలు





## దాస్యం ప్రణయ్ భాస్కర్ యాదిలో ఓరుగల్లు

ఆయన రాజకీయం ఆదర్శం..,

స్ఫూర్తి దాయకం

ఘనంగా 28వ వర్ధంతి..,

68వ జయంతి వేడుకలు

ఓరుగల్లు ముద్దు బిడ్డ కు విగ్రహ ఏర్పాటు కు డిమాండ్

8వ పేజీలో...




## వైభవంగా ఏకానామ భజనలు

మేళ్లచెరువు జూలై 6 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివా రం తొలి ఏకాదశి ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా హరే రామ హరే రామ, రామ రామ హరే హరే, హరే కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అని భక్తు లు నోటి నిండా స్మరిస్తూ 24 గంటల ఏకానామ భజన కార్యక్రమాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం వరకు 24 గంట లపాటు నిరంతరంగా ఏకానామ భజనలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతాయి. శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో తులసీ దళాలతో సహస్రనామ అర్చనలు, అభిషేకములు, ప్రత్యేక పూజ లు కన్నులపండువగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాలలో, అన్ని దేవాలయాలలో తొలి ఏకాదశి ఉత్సవ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో చాంగరెడ్డి శంభిరెడ్డి,గుజ్జుల కొం డారెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుం జయశర్మ,సుదర్శనం ప్రసాదా చార్యులు,మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారా చార్యులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

నేరేడుచర్ల జూలై 6 (ప్రభాతవార్త)

తొలి ఏకాదశి పర్వదినాన్ని నేరేడుచర్ల పట్టణము మండలంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా జరుపుకున్నారు. పండుగలలో మొట్టమొదటి పండుగ తొలి ఏకాదశి సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి, నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ఆలయ పూజారి ఆమంచి ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు సాంప్రదాయ సిద్ధమైన పేలాల పిండిని భక్తులకు అందజేశారు. మండలంలోని సోమప్ప దేవాలయంలో ఆలయ పూజారి ఇటువంటి శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీ కోదండ రామాలయం కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి. ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు. ప్రధాన కార్యదర్శి రాచకొండ రామ్మోహన్ రావు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి. మురారిశెట్టి రమేష్. ఉప్పల కృపాకర్. గోల సుధాకర్. నిమ్మగడ్డ సుబ్బారావు. ఎంబీపీ సీతారాంరెడ్డి. భువనగిరి అంజయ్య. గుండా సత్యనారాయణ. మా శెట్టి సైదయ్య. రాగిరెడ్డి గోపాల్ రెడ్డి. జెట్టి వెంకన్న. తాటికొండ సత్యనారాయణ రెడ్డి. నీల శ్రీనివాస్. కొణతం సీతారామరెడ్డి. కొణతం కృష్ణారెడ్డి. పోలిశెట్టి వెంకటేశ్వర్లు. కొత్త లక్ష్మణ్. ఊటుకూరి నటరాజ్. భరత్. గొల్ల శ్రీనివాస్. రాచకొండ శేఖర్. వెంకట్ రెడ్డి పోలిశెట్టి అశోక్ తదితరులు



## నరసింహ స్వామి వారికి లక్ష పుష్పార్చన

యాదగిరిగుట్ట జూలై 06 (ప్రభాతవార్త)



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి యాదాద్రి ఆలయంలో స్వామి అమ్మవార్లకు ఘనంగా లక్ష పుష్పార్చన మహోత్సవం.... ప్రముఖ పుణ్యక్షేత్రం మైన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధి లో నేడు షయాల ఏకాదశి పర్వదినాన్నీ పురస్కారించుకొని స్వామిఅమ్మ వార్ల ఉత్సవ మూర్తులకు వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో స్వామివారికి అర్చన గావించారు. సుమారు ఒక గంట పాటు వేదపండితులు ఆలయ అర్చకులు, వేదమంత్రోచ్చారణల చేత శాస్త్రోక్తంగా లక్ష పుష్పార్చన పూజలు ఘనంగా నిర్వహించారు, ప్రత్యేక మంగళహారతి తో స్వామివారిని అర్చకులు కొలిచారు,ఈలక్ష పుష్పార్చన పూజలను ప్రతి మాసంలో శుద్ధ ఏకాదశి,బహుళ ఏకాదశి రోజున నిర్వహించడం ఆనవాయితీ అని ఆలయ అర్చకులు తెలిపారు ఈ లక్ష పుష్పార్చన పూజలో ఆలయ అధికారులు ఏ ఈ ఓ జుకంటి కృష్ణ,ఆలయ ఇన్స్పెక్టర్ నాగరాజు. ప్రధాన అర్చకులు డా" నల్లంతిగల్ లక్ష్మీ నరసింహా చార్యులు. ఉప ప్రధాన అర్చకులు త్నాడూరి వెంకట చార్యులు.స్థానికులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేదపాఠశాల శంకుస్థాపన

యాదగిరిగుట్ట, జూలై 06 (ప్రభాతవార్త)

యాదగిరిగుట్ట దేవస్థానం వేద పాఠశాల ప్రహరి గోడ నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యేబీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట టెంపుల్ సిటీ ఆవరణలో నూతనంగా నిర్మాణం చేయనున్న వేద పాఠశాల ప్రాకారాల నిర్మాణ పనులకు భూమి పూజ ప్రారంభోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఆలయ ఈ ఓ వెంకటరావు ఐ ఏ ఎస్,మరియు అర్చక బృందం వేదపండితులు ఆలయ అధికారులు పాల్గొన్నారు.అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా టెంపుల్ సిటీ వేద పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.

## యాదగిరిగుట్ట దివ్యక్షేత్రంలో భక్తుల రద్దీ



యాదగిరిగుట్ట, జూలై 06 (ప్రభాతవార్త)

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. స్వామి వారిని దర్శించుకోడానికి ప్రముఖులు, భక్త జనం పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడం మరోవైపు తొలి ఏకాదశి రావడంతో స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు ప్రసిద్ధి పుణ్యక్షేత్రం పంచనారసింహులు కొలువై ఉన్న పుణ్యక్షేత్రంలో ఆదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి.ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్ల లో బారులు తీరిన భక్తులు భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు కళ్యాణకట్ట పుష్కరిణి వ్రత మండపం వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో రద్దీ ప్రాంతం గా నెలకొంది.ధర్మ దర్శనం.2 గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనం.గంటన్నర సమయం పడుతోందని భక్తులు అన్నారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి,హరులను దర్శించుకున్నారు భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు.పలువురు తలనీలాలు సమర్పించారు.శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు,నిత్య కల్యాణాలు,హోమాలు,నిర్వహించి తమ తమ మొక్కులు తీర్చుకున్నారు.

# 7 వేల క్లబ్బులతో లయన్స్ క్లబ్ సేవలు

## మల్టిపుల్ జి ఎస్ టి కోఆర్డినేటర్ అమరేందర్ రెడ్డి

నేరేడుచర్ల జూలై 6 (ప్రభాత వార్త)

ప్రపంచవ్యాప్తంగా 47 వేల క్లబ్బులతో 1.40 లక్షలసభ్యత్వంతో లయన్స్ క్లబ్ సేవలందిస్తుందని లయన్స్ క్లబ్ మల్టిపుల్ జిఎస్ టి కోఆర్డినేటర్ గోలి అమరేందర్ రెడ్డి తెలిపారు, ఆయన ఆదివారం నేరేడుచర్ల లోని రాచకొండ సీతారామ నరసయ్య టౌన్ హాల్లో లయన్స్ క్లబ్ 25వ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యత్వంలో భారతదేశము అమెరికా దేశానికి మించి అగ్రగామిగా నిలిచిందని పేర్కొన్నారు, సేవ ద్వారానే సమాజంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు, నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు, సేవా మార్గం ద్వారానే అద్భుత జీవితం లభిస్తుందని అన్నారు, గత సంవత్సరం కన్నా ఎక్కువ సేవా కార్యక్రమాలు చేపట్టాలని నూతన కార్యవర్గానికి సూచించారు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా గుండ్రెడ్డి సైదిరెడ్డి. ప్రధాన కార్యదర్శిగా షేక్ యాసుఫ్. కోశాధికారిగా సరికొప్పుల నాగేశ్వరరావు లతోపాటు ఉపాధ్యక్షులు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు, ఈ సమావేశంలో ఒకటవ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె వి ప్రసాద్. ర రెండవ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోడ్ సతీష్ కుమార్. రీజియన్ చైర్మన్ కొండ సంతోష్. జి ఎం జె కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు. జోన్ చైర్మన్ లక్ష్మారెడ్డి. మాస్టర్ ఆఫ్ పెర్సని సుందరి నాగయ్య. డిస్ట్రిక్ట్ చైర్మన్లు బట్టు మధు. చల్లా ప్రభాకర్ రెడ్డి. యడవల్లి సత్యనారాయణ రెడ్డి. చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాం రెడ్డి. మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణరెడ్డి. మాజీ అధ్యక్షులు ఫోర్ రెడ్డి శ్రీరామ్ రెడ్డి. సుంకరి క్రాంతి కుమార్. జిలకర రామస్వామి. సుంకర క్రాంతి కుమార్. మాజీ కోశాధికారి రాచకొండ రామ్మోహన్ రావు. కొణతం ఆదిరెడ్డి. గుండా సత్యనారాయణ. చిత్రం విశ్వనాథం. కీత కనకారావు. రాచకొండ అంజయ్య. వల్లూరి మోహన్ రావు. వల్లంశెట్ల రమేష్ బాబు. కొణతం కృష్ణారెడ్డి. రాపోలు నవీన్. తక్కెళ్ళ నాగార్జున. పాల్గొన్నారు



## పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలి.

నేరేడుచర్ల (ప్రభాతవార్త)



గృహాల్లో పెంచుకునే పెంపుడు శునకాలకు తప్పని సరిగా టీకాలు వేయించాలని నేరేడుచర్ల పశు వైద్యశాల సహాయ సంచాలకులు కందుల సత్యనారాయణ అన్నారు. ప్రపంచ జూనాసిస్ దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల పశు వైద్యశాలలో పెంపుడు శునకాలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు జంతువుల నుంచి మనుషులకు సోకే వ్యాధుల్లో ఒక్కటైన రేబిస్ ప్రమాదకరమైనదని తెలిపారు. ఈవ్యాధి సోకకుండ 3నెలలు పైబడిన అన్ని జాతి శునకాలకు ముందు జాగ్రత్తగా అంటీ రేబీస్ టీకాలు వేయించాలని సూచించారు. ఈటీకాలను పశువైద్యశాలలో ఉచితంగా వేస్తున్నందున శునకాల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని శునకాలకు టీకాలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది యండి ఇస్మాయిల్, శునకాల యజమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలి

నేరేడుచర్ల జూలై 6 (ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంపొందించాలంటే విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని ధర్మ సమాజ్ జిల్లా నాయకులు అవి రెండ్ల నాగేంద్రబాబు కోరారు,ప్రభుత్వ పాఠశాలల అన్నిం టికీఆర్టీసి బస్సు లను కేటాయించాలని ప్రభుత్వ పాఠశాలల కు విద్యార్థు లురావాలంటే ప్రతి గ్రామం నుండి మండలం కేంద్రాలకు రవాణా సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఇదే అదునుగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం లు అధిక ఫీజులు వసూళ్లకు పాల్పడడం ద్వారా కుటుంబ భారం కూడా కష్టమవుతుందని పేర్కొన్నారు

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

మునగాల (ప్రభాతవార్త): యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. యువత చెడు అలవాట్లకు దూ రంగా ఉండాలని,తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవే క్షి ంచాలని కోరారు,విద్యార్థి దశలోనే చైతన్య వంతులై ఉండాలని తెలిపారు. సెల్ ఫోన్ వినియోగాన్ని అవసరం మేరకే ఉపయోగించాలని,సైబర్ మోసాలను గుర్తించి అందరూ జాగ్రత్త

## 8న రేవూరులో దేవాలయ భూములకు కౌలు బహిరంగ వేలం

మేళ్లచెరువు జూలై 6 (ప్రభాతవార్త)

మండలంలోని రేవూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి, శ్రీఆంజనేయస్వామి, శ్రీరంగనాయకస్వామి, శ్రీసిద్ధిలింగేశ్వరస్వామి దేవాలయాలకు చెందిన 18 ఎకరాల 6 కుంటల వ్యవసాయ భూములను కౌలుకు ఇచ్చేందుకు 8వ తేది మంగళవారం రోజున ఆలయ ప్రాంగణంలో కౌలు బహిరంగవేలం కార్యక్రమం నిర్వహిస్తామని కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,ఆలయ చైర్మన్ గాయం రాజశేఖర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. దేవాలయాల భూములను కౌలుకు తీసుకునేందుకు ఆసక్తిగల రైతులంతా పాల్గొనాలని వారు కోరారు.




## పింగిళి కళాశాలలో జాతీయ సదస్సు
# బ్రోచర్ ను ఆవిష్కరించిన కలెక్టర్ స్నేహ శబరీష్

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ :



స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పి జి కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండ రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు నెలలో 22 మరియు 23 తేదీలలో"రీసెంట్ ట్రెండ్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ కెమికల్ అండ్ అలైడ్ సైన్సెస్ రీసెర్చ్" అనే అంశంపై నిర్వహించబడే రెండు రోజుల జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ ను శనివారం తన కార్యాలయంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక మానవుని నిత్యజీవితంలో రసాయన శాస్త్రం ఒక విడదీయరాని భాగం అని, పింగిళి మహిళా కళాశాల "రసాయన శాస్త్ర అనుబంధ శాస్త్ర పరిశోధనలలో ఆధునిక సాంకేతికతల పాత్ర ఇటీవలి పోకడలు"అంశంపై నిర్వహించ బోయే జాతీయ సదస్సు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే సూచనలు ఇచ్చే విధంగా ఉండాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమోళి మాట్లాడుతూ పింగిళి కళాశాలలో అనేక రకాల విభాగాలలో ఇదివరకు జాతీయ సదస్సులు ఎన్నో నిర్వహించామనీ, విద్యార్థులు జ్ఞానాన్ని,పరిశోధనా నైపుణ్యాన్ని పెంపొందించు కోవడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగ పడుతాయని అన్నారు. సదస్సు కన్వీనర్ డా.మల్లం అరుణ మాట్లాడుతూ టి ఎస్చేఈ సి సౌజన్యంతో నిర్వహించనున్న ఈ సదస్సులో ఆచార్యులు, విద్యావేత్తలు, అధ్యాపకులు,పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, విభాగాధిపతి డా. ఎం. అరుణ, డా. ఉదయశ్రీ, డాక్టర్ బాలరాజు, డా. జ్యోతి మరియు కళాశాఅధ్యాపకులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు
# విఘాతం కలిగించొద్దు
### ములుగు డిఎస్పీ రవీందర్

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాత వార్త:




శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తంగా కాంగ్రెస్ పార్టీ, బి అర్ ఎస్ పార్టీకి చెందిన మండల స్థాయి ముఖ్య నాయకులతో ములుగు పోలీస్ స్టేషను పరధిలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ములుగు డి ఎస్పీ రవీందర్ మాట్లాడారు.ఈ సమావేశంలోకాంగ్రెస్ ,బి అర్ ఎస్ పార్టీలు తేది 07072025 రోజున తమ తమ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని అనుమతి కోరిన విషయం తెలియజేశారు. కాగా అదే రోజున ములుగు జిల్లాలో మంత్రివర్యుల పర్యటన ఉన్న నేపథ్యంలో, శాంతి భద్రతల దృష్ట్యా ఇరు పార్టీల నిరసన కార్యక్రమాలకు అనుమతి ఇవ్వలేమని వారికి స్పష్టంగా తెలియజేయడం జరిగిందన్నారు.కానీ, ఎవరైనా పోలీసు అధికారుల ఉత్తర్వులను ఉల్లంఘించిన పక్షంలో, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇరు పార్టీల నాయకులకు తెలియజేయడమైనదని ప్రకటనలో పేర్కొన్నారు.ఇందులో భాగంగా, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఇరు పార్టీల నాయకులను కోరడమైనదన్నారు.

## శివానంద గురు కల్చరల్ ట్రస్ట్, వరం
### మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రభాతవార్త సుబేదారి:



హనుమకొండ జిల్లా ఆరేపల్లి గ్రామంలో ఆదివారం రోజు ఉదయం శివానంద గురు కల్చరల్ ట్రస్ట్, వరం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ బోయిని రాజేష్ ఎండి, డాక్టర్ డైమండ్ ప్రిన్సి ఎండి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని సప్త ధామంలో నిర్వహించారు ఈ ఉచిత వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు వీరికి ఈ వైద్య శిబిరంలో బిపి షుగర్ లిక్విడ్ ప్రొఫైల్ డెంటల్ వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు ఈ కార్యక్రమం నిర్వహించినందుకు ఆనందంగా ఉందని నిర్వాహకులు డాక్టర్ బోయిని రాజేష్, ప్రిన్సి ఒక ప్రకటనలో తెలియజేశారు ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## రోడ్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాయం భూమిపూజ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06 :

మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామపంచాయతీలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న రోడ్ల అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్నిగ్రామాల్లో అంతర్గతరోడ్లను అద్దంలా తయారుచేస్తానన్నారు. ప్రతిగ్రామంలో రోడ్లను సీసీరోడ్లుగా మారుస్తానని, అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి తీసుకువస్తానన్నారు. ఇప్పటికే ప్రతిగ్రామంలో డ్రైనేజీలు, సీసీరోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించి రాష్ట్రప్రభుత్వానికి అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏఈ ఐవీఎన్ ప్రసాద్, డీటీ రామారావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిజ్ఞాన్ విద్యార్థికి అభినందనలు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06 :

మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని శ్రీవిజ్ఞాన్ స్కూల్ విద్యార్థి మేడా ప్రసాద్ పదవతరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి మహబూబ్‌నగర్‌లోని ఐఐటీలో అడ్మిషన్ పొందిన సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఆదివారం ప్రత్యేకంగా అభినందించింది. కరస్పాండెంట్ సప్పిడి సాంబశివరెడ్డి, ప్రిన్సిపాల్ రత్నకుమార్, దుర్గాదేవి, ధనలక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాజు

రేగొండ,జులై 6 ప్రభాతవార్త :



శ్రీ వేణుగోపాలస్వామి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా దోపతి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని గడిపల్లె లో ఆదివారం యువత సమావేశ మై నూతనంగా శ్రీ వేణుగోపాల స్వామి యూత్ అసోసియేషన్ కమిటీని ఎన్నుకున్నారు. గడిపల్లి గ్రామానికి చెందిన యువత యూత్ అసోసియేషన్ ఏర్పాటుచేసి గ్రామంలో పలు స్వచ్ఛంద సామాజిక సేవలు కార్యక్రమాలను చేయడానికి సిద్ధమయ్యారు. అందులో భాగంగా యూత్ కమిటీని గ్రామ పెద్దల మధ్యన ఏకగ్రీవంగా నియమించుకున్నారు. అధ్యక్షులుగా దొపతి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఏనుగు సందీప్, కమిటీ సభ్యులుగా ప్రొద్దుటూరు వెంకటరెడ్డి, గంగుల లింగారెడ్డి, మధుకర్ రెడ్డి లను నూతనంగా ఎన్నుకున్నట్లు సమావేశంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు నామల రమేష్, మాజీ ఆలయ చైర్మన్ జిట్ట రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో యువత రాజకీయ పార్టీలకతీతంగా గ్రామాలలో నెలకొన్న సమస్యల పట్ల స్పందించి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తే పేరు ప్రతిష్టలు వస్తాయని రమేష్ అన్నారు. నూతన అధ్యక్షులు ఎన్నికైన రాజిరెడ్డి మాట్లాడుతూ తాను పార్టీలకతీతంగా యువతను కలుపుకొని అసోసియేషన్ గ్రామ అభివృద్ధి కోసం తమ వంతు సహాయంగా అసోసియేషన్ పేరిట స్వచ్ఛంద సేవ కార్యక్రమాలలో పాల్గొంటామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏనుగు రవీందర్ రెడ్డి, సామల సురేందర్, నర్రా సమ్మిరెడ్డి యూత్ నాయకులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06 :

మణుగూరు మండలం తిర్లాపురం గ్రామంలో ఆదివారం బీజేఉపీ ఆధ్వర్యంలో భారతీయజనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యులు జంపన సీతారామరాజు పాల్గొని మాట్లాడుతూ.. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ దేశసమగ్రత, సమైక్యత కోసం తనజీవితాన్నే అర్పించారన్నారు. ఆయన జయంతి కార్యక్రమంలో భాగంగా ప్రతిగ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పట్టా భిక్షపతి, ప్రధాన కార్యదర్శి మందపాటి మురళీమోహన్‌రాజు, ఏనిక రామచంద్రయ్య, చింతల శ్రీరామ్, వసంత్, రాము, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షలో హనుమకొండ
## జిల్లా కోఆర్డినేటర్ గా డా. బి మన్మోహన్ నియామకం

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూలై 6 :



సమగ్ర శిక్ష, హనుమకొండ జిల్లా పరిధిలో క్వాలిటీ, వొకేషనల్ ఎడ్యుకేషన్ మరియు స్కూల్ వెలుపల ఉన్న పిల్లల విభా గానికి కోఆర్డినేటర్ గా డా. బండారు మన్మోహన్ నియమితులయ్యారని జిల్లా విద్యాధికారి కార్యాలయం ప్రకటించింది. డా. మన్మోహన్ అత్యంత అనుభవజ్ఞులైన విద్యావేత్త. వీరు ఎడ్యుకేషన్‌లో గౌరవ డాక్టరేట్, జువాలజీలో డాక్టరేట్ మరియు ఎం.ఎడ్ విద్యా అర్హతలను కలిగి ఉన్నారు. అలాగే ఎం.ఎస్.సి. (సైకాలజీ) తో పాటు, కౌన్సిలింగ్, విలిశి, బాడీ లాంగ్వేజ్, వాయిస్ మాడ్యులేషన్ వంటి అనేక డిప్లొమాలలో ప్రావీణ్యం కలిగి ఉన్నారు.25 సంవత్సరాలకు పైగా ఉపాధ్యాయ అనుభవం కలిగిన డా. మన్మోహన్ పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక శిక్షణా కార్యక్రమాల్లో రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్ గా పని చేశారు.మొదటి మొబైల్ సైన్స్ ల్యాబ్ ని పూర్వ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రారంభించిన పయనీర్‌లలో ఒకరు, ఇది గ్రామీణ విద్యార్థులకు ప్రాక్టికల్ సైన్స్‌ను చేరవేయాలనే లక్ష్యంతో ప్రారంభించబడింది.సైన్స్ యాక్టివిటీ మాన్యువల్ అనే పుస్తక రచయితగానూ ప్రసిద్ధి చెందారు, ఇది రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగపడుతోంది.డా. మన్మోహన్ తెలంగాణ టీచర్ సైకాలజిస్ట్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సైబర్ సేఫ్టీ రాష్ట్ర కోఆర్డినేటర్, మోటివేషనల్ స్పీకర్ మరియు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బయాలజీ కంటెంట్ రూపకల్పనలో కీలక పాత్ర వహించారు.

## ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు
### వేడుకల్లో పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షులు కోలన సంతోష్ రెడ్డి

ప్రభాతవార్త సుబేదారి:




భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, విద్యావేత్త, ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి జయంతి సందర్భంగా హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి గారు మరియు ఇతర నేతలు. పాల్గొన్నారు.




# మహిళల గోరింటా సంబరాలు

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య**

**బ్యాట్మెంటన్ డే సందర్భంగా ఘనంగా షటిల్ టోర్నమెంట్**

కాటారం, జూలై 6, ప్రభాతవార్త



అంతర్జాతీయ బ్యాట్మెంటన్ డే సందర్భంగా ఆదర్శ కాలనీలో ఘనంగా షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో 12 జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతి ఆత్మకూరి కుమార్ యాదవ్, మెరుగు వరుణ్, ద్వితీయ బహుమతి హాట్కార్ రమేష్, మరుపాక రాజేంద్రప్రసాద్ గెలుపొందినట్లు తెలిపారు. మొదటి బహుమతి గెలుపొందిన వారికి 1116 రూపాయలు, రెండో బహుమతి 516 రూపాయలు కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య ప్రధానం చేసారు. ఈ సందర్బంగా కాటారం మాజీ ఎంపీపీ మాట్లాడుతూ.. గెలుపొందిన జట్లకు శుభాకాంక్షలు తెలుపుతూ, గెలుపు, ఓటములు క్రీడలలో సహజమని, క్రీడలతో శారీరక ధృఢత్వం మానసిక ఉల్లాసం ఉంటుందని, ప్రతి ఒక్కరూ రోజు వ్యాయాయం చేయడం వలన ఆరోగ్యంగా ఉంటామని క్రీడాకారులకు సూచన చేశారు... ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ఆత్మకూరి కుమార్ యాదవ్, హాట్కార్ రమేష్ నాయక్, గడ్డం కొమురయ్య యాదవ్, ఓలపు శ్రీనివాస్, పున్నం రమేష్, మరుపాక రాజేంద్రప్రసాద్, నందు, నవీన్, ఉదయ్, వరుణ్, రితిష్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ల అప్పగింత

కాటారం, జూలై 6, ప్రభాతవార్త



పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుక్కొని అప్పగించినట్లు కాటారం ఎస్సై 2 ఏకుల శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. కాటారంకు చెందిన పుడిమి ఆనంద్ కు చెందిన రెడ్ మీ 5జీ మొబైల్ అదేవిధంగా మలహార్ రావు మండలం రుద్రారంకు చెందిన జాడీ రాజబాబుకు చెందిన రియల్ మీ మొబైల్ ను భాధితులకు అందజేసినట్లు తెలిపారు.

## నేడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి

కాటారం, జూలై 6, ప్రభాతవార్త

నేడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున కాటారం సబ్ డివిజన్ ప్రజలకు సంబందించిన సమస్యలు సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. కావున ఇట్టి కార్యక్రమాన్ని కాటారం సబ్ డివిజన్ ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

**ఆషాడంలో మహిళలకు**

**గోరింట ప్రత్యేకం**

**బటర్ ప్లే కిట్టి పార్టీ**

**ఆధ్వర్యంలో గోరింట వేడుకలు**

కాటారం, జూలై 6, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గారెపెల్లి బటర్ ప్లై కిట్టీ పార్టీ స్నేహితులంతా కలిసి గోరింటాకు వేడుకలు అయ్యప్ప దేవాలయంలో ఆదివారం జరుపుకున్నట్లు ఎం. శ్రీలత రెడ్డి తెలిపారు. ఆషాడ మాసంలో మహిళలంతా గోరింటాకు పెట్టుకొని సంబరాలు చేసుకుంటారని, గోరింటాకు ఆషాడంమాసంలోనే పెట్టుకోడానికి కారణం అని, ప్రకృతిపరంగా వేసవి కాలంలో చాలా వేడి కలిగి ఉంటారని, ఆషాడం వచ్చేసరికి వాతావరణంలో మార్పు వస్తుందన్నారు. అట్టి వేడి నుండి ఉపశమనంగా గోరింటాకు మనకు ఉపయోగపడి ఆరోగ్యానికి సహకరిస్తుందని తెలిపారు. అతివలకి ఎంతో ఇష్టమైన గోరింటాకు సంవత్సరంలో ఎప్పుడైనా పెట్టుకోవచ్చని తెలిపారు. కానీ ఆషాడంలో పెట్టుకుంటే సహజ సిద్దంగా ఉండే గోరింటాకులోని ఔషదగుణాలు (ప్రకృతి పరంగా) కొన్ని మనకు ఆరోగ్యాన్నివ్వడం మరియు ఇట్టి సమయంలో గోరింటాకు కూడ ఎర్రగా పండడం జరుగుతుందని తెలిపారు. కావున మహిళామణులందరం కార్యక్రమం నిర్వహించు కోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలోబటర్ ప్లే కిట్టి పార్టీ స్నేహితులు పాల్గొన్నారు.





## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహాముత్తారం, జూలై 6, ప్రభతవార్త

మహాముత్తారం మండలంలోని లెవెన్ కేవీ ములుగుపల్లి ఫీడర్ పై చెట్ల కొమ్మలు తీయుట అదే విధంగా మరమ్మత్తు పనుల దృష్ట్యా వజీనేపల్లి, స్థంభంపల్లి(పీపీ), ములుగుపల్లి, బొగులపల్లి, పోలారం, ఊట్లపల్లి పరిసర ప్రాంతాలలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటీ గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి తెలిపారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## చంద్రుతండలో వెలుగని వీది దీపాలు

చెన్నారావుపేట, జూలై 6, ప్రభాతవార్త

వీది దీపాలు వెలుగక పోవడంతో తండావాసులు అవస్థలు పడుతున్న దుస్థితి మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామ శివారు చంద్రుతండాలో నెలకొంది. గత కొన్ని నెలల నుండి తండాలో వీది దీపాలు, వెలుగడం లేదని తండావాసులు పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాకాలం మొదలు కావడంతో రాత్రిపూట బయటకు వెళ్లాలంటే బిక్కుబిక్కుమంటున్నారు. రెండు రోజుల క్రితమే తండాకు చెందిన గుగులోతు కిరణ్ అనే వ్యక్తి పాముకాటుకు గురయ్యాడన్నారు. వెంటనే అప్రమత్తమై వైద్యం చేయించడంతో ప్రాణాపాయం తప్పిందన్నారు. విషపురుగులతో పాటు కుక్కల బెడద ఎక్కువగా ఉందన్నారు. వీది దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నా గ్రామ పంచాయతీ మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తండాలో వీది దీపాలు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

## గొప్ప స్పూర్తి ప్రధాత బాబు జగజీవన్ రామ్"

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 6 ప్రభాతవార్త :



గొప్ప స్పూర్తి ప్రధాత బాబు జగజీవన్ రామ్" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ ఎస్సీ/ఎస్టీసెల్ సంచాలకులు డాక్టర్ ఎ.రాజు అద్యక్షతన బాబు జగజీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా, ఆడిటోరియం ప్రక్కనఉన్న బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి మాట్లాడారు. నేటి యువత అయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అయన జీవితం ఒక స్పూర్తి దాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్‌లాల్, డాక్టర్ బి.రమ, డాక్టర్ ఎన్.సుదర్శన్, ఆచార్య టి.మనోహర్, ఆచార్య జి.హనుమంతుతో పాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూజగ్జీవన్‌రామ్ వర్ధంతి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06 :

మణుగూరు మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయం నందు బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత బాబూజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పొడుతూరి కళ్యాణ్‌బాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉసికెల కొండయ్యమాదిగ, బొమ్మల వెంకటేశ్వర్లు మాదిగ, పొడుతూరి రవిమాదిగ, మందాకృష్ణమాదిగ, కాజీపేట కృష్ణమాదిగ, నాగరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా షుగర్‌వ్యాధి పరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06 :

మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా షుగర్, బీపీ నిర్ధారణ వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ మీరాహుస్సేన్, సెక్రెటరీ ఎం.శ్రీనివాస్, ట్రెజరర్ అడబాల నాగేశ్వరరావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, టెక్నీషియన్ రవి, క్లబ్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యనివారణ అస్తవ్యస్థంగా ఉంది

**- మణుగూరు మండల టీడీపీ నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06 :

మండలంలో పారిశుధ్యవ్యవస్థ నిర్వాహణ అస్తవ్యస్థంగా ఉందని మణుగూరు మండల టీడీపీ నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సీజనల్‌వ్యాధులపట్ల పారిశుధ్యనిర్వహణ పట్ల మండల అధికారులు దృష్టిపెట్టడంలేదన్నారు. అన్నిగ్రామాల్లో ఎక్కడిచెత్త అక్కడే నిల్వఉండి వర్షాలకు తడిసి కంపుకొడుతుందన్నారు. ప్రత్యేక అధికారులు కనీసం బ్లీచింగ్, ఫాగింగ్ వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు సీజనల్‌వ్యాధులపట్ల, పారిశుధ్యనిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మండల టీడీపీ పట్టణ అధ్యక్షులు ఎలమాటి పూర్ణచందర్‌రావు, సీనియర్ నేత మల్లీడిలోకేష్, పాల్గొన్నారు.

## మణుగూరు ప్రభుత్వ ఐటీఐ విద్యార్థులకు ఎక్స్‌లెంట్ అవార్డులు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06 :

మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో చదువుకొని సింగరేణి సంస్థలో ఉద్యోగాలు చేస్తున్న ఇద్దరు విద్యార్థులకు తెలంగాణ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో ఎక్స్‌లెంట్ అవార్డులు అందజేశారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పాటైనతర్వాత ప్రభుత్వ ఐటీఐలో చదువుకొని ఉన్నత ప్రభుత్వరంగ సంస్థలో ఉద్యోగం పొందిన విద్యార్థులను కార్మిక ఉపాధిశాఖా మంత్రి వివేక్‌వెంకటస్వామి ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ ఐటీఐల్లో చదువుకొని ఉన్నతస్థాయిలో ఉండటం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ అవార్డులు అందుకున్న ఎలక్ట్రీషియన్ ఎస్డీ సమీర్, జె.ద్వారకామయి లను ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి.రవిలు ప్రత్యేకంగా అభినందించారు.

## విహారయాత్రకు వరంగల్ 2 డిపో ప్రత్యేక బస్సు

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

06072025 న ఆదివారం వరంగల్2 డిపోమేనేజర్ వెల్దండి జ్యోత్స్న విహారయాత్ర కు వెళ్లే బస్సు ప్రయాణికుల కొరకు ప్రత్యేక టూర్ ప్యాకేజ్ ప్రకటన విడుదల చేశారు. అందులో భాగముగా టి జి ఎస్ ఆర్ టి సి టూర్ ప్యాకేజీ లొ భాగముగా13072025 ఆదివారం రోజు రామప్ప మల్లూరు భోగతా జలపాతం ఎక్స్‌ప్రెస్ బస్సు ద్వారా ఉదయం హన్మకొండ బస్టాండ్ నుండి ఉదయం 5 గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 9 గంటలకు హన్మకొండ చేరుకుంటుందని, ఒక్కొక్కరికి సందర్శనకు



550/. అలాగే హాఫ్ టికెట్ 350/ లనుధర నిర్ణయించినట్టు తెలియజేశారు. ప్రయాణికులు తమతమ కుటుంబ సభ్యులతోబంధుమిత్రులతో ఒకరోజుఆనందముగా గడుపడానికి ఇట్టి సౌకర్యాన్ని వినియోగించు కోవాలని డిపో మేనేజర్ జ్యో తెలిపారు. ఇట్టి విషయమై సలహాలు సంప్రదింపులు సూచనల కొరకు అలాగే వారి సీట్ రిజర్వేషన్ కోసమై 9866832734 సెల్ నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని డిపో మేనేజర్ వెల్దండి జోత్స్న ఒక ప్రకటనలో తెలియజేశారు.




## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కొనసాగించాలి

రాయపర్తి ప్రభాతవార్త జూలై 6

తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్థంతి పురస్కరించుకొని రాయపర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల దగ్గర అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ శాశ్విత విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారతదేశ మాజీ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి అధ్యక్షులు దళితరత్న అయిత మల్లేష్, ప్రధాన కార్యదర్శి గారె శ్రీనివాస్ స్థానిక ప్యాక్స్ డైరెక్టర్ కుంట రమేష్ , పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆలు పెరగని కృషి చేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్



ఆశయాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐత సంపత్ సోడపు శ్రీనివాస్, మైస మహేందర్, కిరణ్ సామెల్, రాజు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

జూలై 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:మన తెలంగాణ ఆటో యూనియన్, సిఐటియు, కాకతీయ ఆటో యూనియన్ తాడు ఆటో యూనియన్, అధ్యక్షులు కార్యదర్శిలు 9న జరుగు సమ్మెను ఐక్య కారణ సమితిగా ఏర్పడి హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో సమావేశం నిర్వహించడం జరిగింది.. సమ్మెను జయప్రదం చేయాలని ఈ యొక్క సమావేశం పబ్లిక్ గార్డెన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముష్కే దేవేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి ప్రభాకర్ రెడ్డి, ఇమ్మడిశెట్టి సంజీవ్, మడికొండ బాబు, మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం కార్మికులకు బ్రిటిష్ కాలంలో ఉన్న చట్టాలను ఈరోజు నరేంద్ర మోడీ వ్యతిరేకిగా కార్మిక చట్టాల గతంలో 29 రకాల చట్టాలు గా ఉన్న చట్టాలను నాలుగు కోడ్ లు గా విభజించి కార్మికుల హక్కులను హరిస్తూ కార్మికులతో చెలగాటం ఆడడం చాలా బాధాకరమైన విషయమని, ఈరోజు కార్మికులంతా దేశంలో ఉన్న 60 శాతం ఉన్న కార్మికులు దేశవ్యాప్తంగా ఐక్యం అవుతున్నారని నరేంద్ర మోడీ చరిత్ర కార్యక్రమం మైన చట్టాలను తొలగించి నాలుగు నాలుగు కోడ్ గా చేయడం కార్మికపక్షపాతిగా ఈరోజు నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నాడు అని వారు అన్నారు. దేశంలో అభివృద్ధి సంపద అనేక ఉత్పత్తి కర్మగార శాఖలలో పనిచేసే కార్మికులను చాలా చునుకుగా చేసి కార్పొరేట్ శక్తుల ఉన్న సంపద ఈ పది సంవత్సరాలు దోచిపెట్టడం మనం చూసాం అని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా కార్మిక లోకం ఐక్యం కావాలని కార్మికుల పక్షాన ఉండే కార్మిక సంఘాల నాయకులు ఇప్పటికైనా మేలుకోండని వారు కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత అధికారం రాకముందు ఇచ్చిన హామీలు మరియు అనేక కార్మిక రక్షణగా ఉండి కార్మిక పక్షాన మాట్లాడుతున్న అని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారంలో కి రాకముందు ఆటో కార్మికులకు ప్రత్యేక చట్టాలు తీసుకువస్తా అలాగే కార్, ఆటో కార్మికులకు నెల భృతి 4500 ఇస్తానని సంవత్సరానికి 12000 ఇస్తానన్న హామీలు హామీలుగానే ఉన్నాయని 18 నెలల కాలంలో ఆటో కార్మికులు అనేక ఇబ్బందులు గురి అవుతున్నారని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా కార్మికుల ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక పని దినాలను రాష్ట్ర ప్రభుత్వం 10:00 పని గంటలు పెంచడం ఇది చాలా కార్మికుల శ్రమ దోపిడి అని వారు గుర్తు చేశారు. గత అనేక సంవత్సరాల క్రితం పోరాట ఫలితం ఎనిమిది గంటలకు మాత్రమే కార్మికుని ఉపశమనం అని ఎందరో కార్మిక నాయకుల పోరాట ఫలితంతో వచ్చిన ఎనిమిది గంటల పని దినాన్ని ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తామంటే అన్ని కార్మిక పరిస్థితులను ఐక్యం చేయడం తో పాటు వారు హెచ్చరించారు. ఇక కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ ధరావత్ భాను నాయక్, మందుల శీను, ఎర్రము రమేష్, మన తెలంగాణ యూనియన్ నాయకులు మంద శ్రీధర్ రెడ్డి, కలకుంట్ల జయరాం, కాకతీయ యూనియన్, ఆన్లైన్ ఆటో యూనియన్, తాడు యూనియన్, కృష్ణమూర్తి, జీలకర్ర స్వామి, బొల్లం సంజీవ, సంచు రంజిత్, ముఖ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

చౌటుప్పల్, జూలై 6 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం దండుల్కాపురంలో హైద్రాబాద్-విజయవాడ ప్రధాత జాతీయ రహదారిపై వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి-లక్ష్మి దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఈ సందర్భంగా ఆశీర్వచనం అందించారు. అనంతరం మైసమ్మ ఆలయంలో ఈ నెల 12న నిర్వహించతలపెట్టిన 20వ బోనాల మహోత్సవ వేడుకల గోడ పత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సల్వాది మోహన్‌బాబు, ఆలయ చైర్మన్ చిలుకూరు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఎన్నికల ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, వెల్గ సుజాత రాజశేఖర్‌రెడ్డి, గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్, మునుకుంట్ల నర్సింహాగౌడ్, శ్రీనివాస్‌రావు బత్తుల విప్లవ్‌కుమార్, ఆలయ కమిటీ ప్రతినిధులు బుర్ర స్వామి, అత్తాపురం అంజిరెడ్డి, చిట్టంపల్లి జంగయ్య, కంచర్ల ప్రవీణ్‌రెడ్డి, సోమ రాఘవేందర్‌రెడ్డి, ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్, ఎల్లంకి రమేష్, సంగం యాదమ్మ, మల్లేశం, పకీరు గణేష్‌రెడ్డి, చేపూరి మహేష్, ఈదుడుదల లింగస్వామి, పబ్బు కిరణ్, ఆలయ అర్చకులు శివప్రసాద్ శర్మ, సిబ్బంది సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలో ఆదివారం తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం, వలిగొండ రోడ్డులోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం, డి.నాగారంలోని ఆదిమహావిష్ణు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమాలను నిర్వహించారు. వేడుకల్లో ఆయా ఆలయాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

హసన్ పర్తి, జూలై 6, ప్రభాతవార్త

ృ.గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి గ్రామానికి చెందిన బండి సదానందం అలియాస్ సదయ్య(44) అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకొని మృతి చెందినట్లు స్థానిక సీఐ చేరాడు తెలిపాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సదయ్య వద్దన్నపేట సమీపంలో రైస్ మిల్లులో ఆపరేటర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కొంతకాలంగా అనారోగ్యం వెంటాడుతుండడం, అప్పుల బాధ ఎక్కువ కావడం తో మనస్థాపం చెందిన ఆదివారం ఎల్లాపూర్ గ్రామ శివారు లో గల పెరవల్లి వెంచర్ లో ఓ చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు వారు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చేరాలు తెలిపాడు.

## పిసిసి అధ్యక్షుడిని కలిసిన పింగిలిజిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని వినతి

హసన్ పర్తి, జూలై 6, ప్రభాతవార్త.



హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి కి ఇవ్వాలని ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు తో కలసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతి పత్రం ఇచ్చిన పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి. ఆదివారం ఉదయం హైదరాబాద్ లో మహేష్ కుమార్ గౌడ్ ను ఎమ్మెల్యే నాగరాజు, పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి లు కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ స్థితిగతులు, పార్టీకి గత 30 ఏళ్లుగా పింగిలి చేస్తున్న సేవలను పిసిసి అధ్యక్షుడికి వివరించారు. పిసిసి ని కలిసిన వారిలో డిసిసి పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వీసం సురేందర్ రెడ్డి,, బొమ్మిడి నాగేందర్ రెడ్డి ఉన్నారు.

## వైభవంగా తొలి ఏకాదశి పూజలు

హుజూర్‌నగర్ రూరల్, జూన్ 06,ప్రభాతవార్త:



హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ లోని శ్రీ శాల్మలికంద ఆది వరాహ లక్ష్మీనృసింహ గోదా సమేత వేణుగోపాల స్వామివారి పురాతన దేవాలయంలో తొలిఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం వేకువ జామునుంచే ఆలయం లో భక్తులరద్దీ కొనసాగింది. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. బూరుగడ్డ-మాచవరం, పోలేనుగూడెం భక్త బృందాలచే 24 గంటల ఏకనామ భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ధర్మకర్తలు తిపిరిశెట్టి హరీష్‌కుమార్, గంధం అంజయ్య, కోల కృష్ణప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, వేముల నరసింహారావు, మెరిగ కవిత, ఆలయ ఈవో ఎంపీ లక్ష్మణరావు, ఆలయఅర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, శ్రీనివాసచార్యులు, పోలేనిగూడెం భజనమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా రేగ కళ్యాణి

మంత్రి సీతక్క ఆశీస్సులతో ఉన్నత పదవి

కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలుగా ఎనలేని సేవలు

మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడం సంతోషంగా ఉంది

కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు మరింత కృషి చేస్తా

ములుగు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ రేగ కళ్యాణి



**ములుగు జూలై 6, ప్రభాతవార్త :** ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ విషయంలో సస్పెన్స్ కు తెరవీడింది. ఎట్టకేలకు కమిటీ చైర్మన్గా ములుగు జిల్లా తాడువాయి మండలం కామారం గ్రామానికి చెందిన ఎస్టీ కోయ గిరిజన మహిళ రేగ కళ్యాణికి చైర్మన్ పదవి కట్టబెట్టారు. మొదట్నుండి సీతక్క ప్రధాన అనుచరులుగా ఉంటున్న కళ్యాణి కాంగ్రెస్ పార్టీలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా పార్టీకి సేవలు అందించారు. మంత్రి సీతక్క తో వెన్నంటే ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను, పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీ శ్రేణుల్లో తగిన గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా రేగ కళ్యాణి ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన తనకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారికి పదవులు వస్తాయి అనడానికి నేనే ఉదాహరణ అని ఆమె తెలిపారు. మంత్రి సీతక్క ఆశీస్సులతోనే తాను మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ఎన్నికైనట్లు తెలిపారు. ఇప్పటినుండి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతకు, ప్రభుత్వ పథకాల అమలుకు, రైతుల సంక్షేమం కోసం శాయశక్తుల కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. తనకు చైర్మన్ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర మంత్రి సీతక్కకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచంద్రల కు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్, కిసాన్ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి, తాడువాయి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా మార్కెట్ చైర్మన్ పదవికి రేగ కళ్యాణి ఎంపిక కావడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా వెంకటాపూర్ మండలం బూరుగుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెడ సారంగా పానిని నియమించారు.

# ములుగు జిల్లా వ్యాప్తంగా సిటీ ఆక్ట్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

మంత్రి సీతక్క కనుసైగల్లో

పోలీస్ జిల్లా యంత్రాంగం

ములుగు బిజెపి జిల్లా అధ్యక్షులు

సిరికొండ బలరాం




**ములుగు జూలై 6, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా కేంద్రం పార్టీ కార్యాలయంలో బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి ములుగు జిల్లా వ్యాప్తంగా సిటీ ఆక్ట్ చట్టాన్ని అమలు చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఏం పాపం ములుగు జిల్లా ప్రజలు చేశారని ప్రజల యొక్క గొంతులను నోక్కుతున్నారని అన్నారు . ప్రజా సమస్యల పట్ల ప్రజలకు జరిగిన అన్యాయం పట్ల ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తప్ప అని అన్నారు. ఇదేనా ప్రజాస్వామ్యం? ఎవరికోసం పనిచేస్తుంది ఈ పోలీసు యంత్రాంగం ప్రజల సమస్యలపై ప్రశ్నించినందుకు నిందలు ఆరోపణలు వేస్తూ జైలు పాలు చేస్తున్న పోలీస్ యంత్రాంగాన్ని ఏమని అనుకోవాలి ఎస్పీ సమాధానం చెప్పాలి అని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి సీతక్క ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నువ్వు అన్న మాటలు నీకు గుర్తు రావడం లేదా ప్రజల గొంతుకులను నొక్కిస్తున్నావని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పై చెప్పిన మాటలు నీకు గుర్తు రావడం లేదా ఈరోజు నువ్వు ఏం పరిపాలన చేస్తున్నావు భారత రాజ్యాంగాన్ని పట్టు కొని రాహుల్ గాంధీ అంబేద్కర్ ని అవమానించడం లేదా రాజ్యాంగంలో రాసిన చట్టాలు ప్రజలకు ఉపయోగ కరంగా ఉండాలని దేశంలో అందరూ సమానులే అని భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ని మీరు అవమానిస్తలేరా ప్రజాస్వామ్య విలువలు లేకుండా డిక్టేటర్ పాలన లాగా మీ యొక్క రాజకీయానికి ఉపయోగించు కుంటున్నారు తప్ప ప్రజలకు మంచి చేయడానికి ఉపయోగించు కోవడం లేదు. ములుగు జిల్లా వ్యాప్తంగా మంత్రి సీతక్క పై వస్తున్న ఆరోపణలను కప్పిపుచ్చు కోవడానికి ఈరోజు ములుగు జిల్లా వ్యాప్తంగా నెలరోజులపాటు సిటీ యాక్ట ని అమలు చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ హామీలు జరుగుతున్న వేధింపుల మరణాలు పై ప్రజలు ములుగు జిల్లా వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు రాస్తారోకాలు చేస్తే ప్రజా వ్యతిరేకత ఉద్భృతం అవుతుందనే భావంతో ఆ ఆలోచనతో ఈరోజు ములుగు జిల్లా వ్యాప్తంగా సిటీ యాక్ట్ చట్టాన్ని అమలు చేసే విధంగా ఏర్పాటు చేసిందని అన్నారు. అన్నారు ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ యొక్క అరాచకాలు ములుగు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. వెంటనే ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న సిటీ యాక్ట్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి లేని పక్షంలో పేదప్రజల ఆగ్రహానికి గురై మీ ప్రభుత్వానికి మీకు చరమగీతం పలికే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ భూక్య జవహర్లాల్, ఎస్టి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గూగులోతు స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి, జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, జిల్లా నాయకులు దొంతి రెడ్డి వాసు దేవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సూర్యదేవర విశ్వనాథ్, ఇమ్మడి రాకేష్ యాదవ్, దొంతి రెడ్డి రవి రెడ్డి, రాయంచు నాగరాజు, యువమోర్చా నాయకులు కత్తిహరీష్ ,బండి బాబు ప్రవీణ్, రాకేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాము నాయక్ కుటుంబానికి బిఆర్ఎస్ అండగా ఉంటుంది

టిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**ములుగు, జూలై 6, ప్రభాతవార్త :** జె.డి మల్లంపల్లి మండల కేంద్రంలోని శ్రీనగర్ గ్రామంలో మాజీ గ్రామ సర్పంచ్ రాములనాయక్ వారి తండ్రి సంవత్సరిక కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ కాపులమర్రి లక్ష్మణ్ బాబుపాల్గొని వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా శ్రీనగర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు ఆకులరమేష్ కు రోడ్డు ప్రమాదం జరగగా వారిని కూడా కలవడం జరిగింది. ఏ ఆపద వచ్చిన పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోరిక గోవింద నాయక్, మరియు ప్రదీప్ రావు, మాజీ ఎంపిటిసి మాచర్ల ప్రభాకర్, మల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్, శ్రీనగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రవి, భూక్య దేవేందర్, అజ్మీర సోమ్లానాయక్, ఆకుల మల్లేష్, ఇమ్మడి సమ్మాలు, మల్లయ్య తోటవేణు, మడిపోజు సురేష్, బైకాని రాజు, తుత్తూరు మహేందర్, అజ్మీర జగన్, బిలావత్ చిరంజీవి పార్టీ కార్యకర్తలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ములుగు వార్త

## నేటి శాంతియుత నిరసనకు స్వచ్ఛందంగా ప్రజలు తరలి రావాలి

బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ములుగు, జూలై 6, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూ ఈనెల 7 వ తేదీన చేపట్టిన నిరసన కార్య క్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తున్న సోషల్ మీడియా వారియర్స్ ను, జర్నలిస్టులను వేధిస్తూ కేసులు పెడుతూ, భౌతిక దాడులు ఈ చేస్తూ భయపెడుతున్న పోలీసులకు కాంగ్రెస్ నాయకు లకు వ్యతిరేకంగా ప్రజా నిరసన కార్యక్రమం చేపడుతున్నామని ఆయన తెలిపారు. సమ్మక్క సారలమ్మ ఉద్యమించినగడ్డ, తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర ముఖ్యమంత్రిని తరిమికొట్టింది గుర్తుపెట్టుకోవాలని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ములుగు జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా ప్రజలు రోడ్డుమీద వచ్చి నిరసన కార్యక్రమం చేపట్టాలని లక్ష్మణ్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, మాజీ ఆత్మ చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఆమె కోరారు.

## రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా



**ములుగు, జూలై 6, ప్రభాతవార్త :** ములుగు మండలంరాయిని గూడెం గ్రామం లో ప్రధాన రోడ్డు పైన ప్రమాద కరంగా ఉన్న గుంతలు పూడ్చి వేయకపోవడంతో కనీస రవాణా సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. గుండెబోయిన రవి గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల గా రోడ్డు శిథిలావస్థకు చేరి లోతైన గుంతలు ఏర్పడడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు పూర్తి రవాణా సౌకర్యం కల్పించాల ని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది ముసలయ్య ప్రచార కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

*గంగాధర,ప్రభాత వార్త..*

మండల కేంద్రంలో ఆదివారం రోజున అనగారిన వర్గాల కోసం కృషి చేసిన సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని గంగాధర మండల కేంద్రంలో ఆయన విగ్రహం వద్ద ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు గంగాధర ప్రవీణ్, తొందుర్తి చంద్రశేఖర్, లింగాల దుర్గయ్య, మాజీ సర్పంచ్ తాళ్ల స్వామి, దోమకొండ మల్లయ్య, చిలుమూల రాజయ్య, సంజీవ్ బిజిగిరి కొండయ్య, గంగాధర రవి గంగాధర కొమరయ్య, యువ నాయకులు కోడి చంద్రశేఖర్, లక్కం అజయ్, తాళ్ల రాజశేఖర్, ద్వావా శ్రీనివాస్, హస్తాపురం వెంకటేష్, సురేష్, శనిగారపు వెంకటేష్ పాల్గొన్నారు

## సీ.ఏ. సాధించిన వెంకటాపురం వాసి

వెంకటాపురం ప్రభాతవార్త:

వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన బచ్చు రాహుల్ గౌతం చార్టెడ్ అకౌంట్ లో ఉత్తీర్ణత సాధించి, ఏజెన్సీ ప్రాంతానికి వన్నె తెచ్చారు. వెంకటాపురం ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వారి తండ్రి బచ్చు పూర్ణ చంద్రరావు, సత్యదేవ మెడికల్ షాప్ వ్యాపారం చేస్తు, కుమారుడు రాహుల్ గౌతమ్ ను చదివించారు. ప్రాథమిక విద్య వెంకటాపురంలో విజన్ స్కూల్ లో పూర్తి చేసి, ఖమ్మంలో7,10,హైదరాబాదులో ఇంటర్, డిగ్రీ అభ్యసించారు. హైదరాబాద్ లోని లక్ష్య చార్టెడ్ ఎకౌంటు కళాశాలలో సీ.ఏ.ను ఐదు సంవత్సరాలు పాటు చదివి ఉత్తీర్ణత సాధించారు. ఈ మేరకు బచ్చు రాహుల్ గౌతమును పలువురు అభినందనలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో సీ.ఏ వరకు చదివి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిగా పలువురు వారి తల్లిదండ్రులను, రాహుల్ గౌతమ్ ను అభినందించారు.



## వ్యక్తి మృతికి కారణమైన డ్రైవర్ రిమాండ్

ప్రభాతవార్తఏటూరు నాగరం :



మద్యం తాగి లారీ నడిపి వ్యక్తి మృతికి కారణమైన డ్రైవర్ బొంత రమేష్ ను అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి 9:30 గంటలకు చిన్న బోయినపల్లి బస్ స్టాప్ వద్ద శివాపురం గ్రామానికి చెందినసీలోజు భాస్కరా చారి వయసు 65 సంవత్సరాలు తన భార్య కోసం రోడ్డుపై ఎదురు చూస్తుండగా హైదరాబాదు నుండి ఏటూరు నాగారం వచ్చే లారీ నెంబర్ గిళీ 07 గీవి 1116 లారీ డ్రైవర్ బొంత రమేష్ మద్యం సేవించి అజాగ్రత్తగా అతివేగంగా నడిపి భాస్కరాచారిని ఢీకొట్టడంతో మరణించాడని అతని కుమారుడు సీలోజు రాజేశ్వర చారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ బొంత రమేష్ సూర్యాపేట జిల్లా అతనిని అరెస్టు చేసి రిమాండ్ పంపడం జరిగిందని తెలిపారు ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్, మరియుపోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన ములుగు జిల్లా క్రీడాకారులు

అభినందించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య



**ములుగు, జూలై 6, ప్రభాతవార్త :** యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య అన్నారు. ఈరోజున ములుగు జిల్లా క్రీడాకారులు జులై 11 నుంచి 13 వరకు ఉత్తనూర్ గద్వాలలో జరుగబోయే రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ కు ఎంపికైన ములుగు జిల్లా క్రీడాకారులను అభినందించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు దక్కుతుందని అదేవిదంగా నిత్యం క్రీడల్లో సాధన చేస్తే మానసిక ఉల్లాసం కలుగుతుందని , యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని పేర్కొన్నారు , అదేవిదంగా క్రీడాకారులకు బాస్కెట్ బాల్ కిట్లు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సన్ రైజర్స్ హై స్కూల్ కరస్పాండెంట్ పెట్టం రాజు మరియు ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి , సీనియర్ నాయకులు నల్లేల భరత్ కుమార్ , యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ , పి ఈ టీ శ్రీకాంత్,బాస్కెట్ బాల్ కోచ్ అంబాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మారంపల్లి నాగభూషణం



**చొప్పదండి ప్రభాతవార్త,** జులై 9 న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మారంపల్లి నాగభూషణం అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో కార్మికుల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించగా సార్వత్రిక సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సంపాదించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం సరికాదన్నారు కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోర్సు తీసుకువచ్చి అమలుకు ప్రయత్నం చేస్తుందని దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశం ఎలిగేటి కృష్ణ హరి అధ్యక్షతన నిర్వహించగా దూస నరసింహా ఎలిగేటి వెంకటేశం అనుమల్లా వీరభత్తిని మురళిశంకరయ్య గోనే రాజేష్ మహేష్ ను బక్కయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



నెహ్రూయువ కేంద్రం,నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య కళాశాల కరస్పాండెంట్ అమ్మిరి శెట్టి రత్నాకర్ మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహా నేత అని అన్నారు. బ్రిటిష్ వారు భారత దేశాన్ని చీల్చి పాకిస్తాన్ ఏర్పాటు చేస్తే, పాకిస్తాన్ పుట్టక ముందే దాన్ని చీల్చిన ఘనత ఆయనకే దక్కు తుందన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుండేటివెంకటరమణ అనిల్ సర్ ,చల్లా అనూష్ ,జాగిరి రాజేందర్ ,వెంకటేష్ పాల్గొన్నారు.

## నిరుపేద ఒంటరి మహిళ గజ్జల లక్ష్మికి ఉచిత కుట్టుమిషన్ పంపిణీ

రామడుగు ప్రభాతవార్త,



మండల పరిధిలోని వన్నారం గ్రామానికి చెందిన నిరుపేద ఒంటరి మహిళ గజ్జల లక్ష్మి కి హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ చింతల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టుమిషన్ అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ మాట్లాడుతూ, నిరుపేద ఒంటరి మహిళకు కుట్టుమిషన్ అందజేసినందుకు ఫౌండేషన్‌కు చింతల శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వన్నారం గ్రామంలో ఇదివరకూ కూడా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి, ఎన్నో పేద కుటుంబాలకు సహాయం చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ సుధాగోని రాజు, మాజీ ఉప సర్పంచ్ గుంట ఓం ప్రకాష్, చిట్కూరు శ్రీనివాస్, పెంటి రాజమోళి, గజ్జల అంజయ్య, గుంట అజయ్, వేములవాడ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## వైభవంగా మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

ప్రభాతవార్త ఏటూరు నాగారం :



స్థానిక సాయిబాబా దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదిన శుభ సందర్భంగా మరియు శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి వేడుకలో భాగంగా, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, శివం హైదరాబాద్ వారి వేద పండితుల బృంధం వారిచే 97వ మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఆదివారం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి మహాదేవు డైనటువంటి మహేశ్వరునికి అశేష జనవాహిని నడుము ఏకాదశ రుద్రాభిషేకం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు . అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగాఆలయానికి భక్తజనం పోటెత్తారు అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, భాను ప్రకాష్ శర్మ ,బిక్షపతి, వరలక్ష్మి మేడం, సతీష్, మైనర్ బాబు, లక్ష్మి నరసింహా రావు, , గంజి రమేష్, జి బాలయ్య, భాస్కర్ రావు, స్థానిక పాత్రికేయులు, శివం హైదరాబాద్ సంస్థ పెద్దలు, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాధ్యులు, ఉమా మహేశ్వర రావు, డా రవీందర్ గుప్త, మల్లారెడ్డి ,రాజి రెడ్డి, సాయి భార్గవ, బిక్షపతి, మహిళలు, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు

## వెంకటాపురం మండలానికి 4 పాఠశాలలు మంజూరు

మండల విద్యా శాఖ అధికారి జి వి వి సత్యనారాయణ !!

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం),ప్రభాత వార్త:** విద్యకు దూరంగా ఉన్న గిరిజన గ్రామాలకు వెంకటాపురం మండలంలో 4 కొత్త ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించనట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ ఆదేశాలు జారీ చేశారని మండల విద్యాశాఖ అధికారి అన్నారు. మండలంలో శాంతి నగర్, యోగితా నగర్, మోట్ల గూడెం, యాకన్న గూడెం గ్రామాలలో ఈ పాఠశాలలు ప్రాంభించనునట్లు పేర్కొన్నారు. ప్రాథమిక విద్యా హక్కు చట్టం ప్రకారం 20 మంది విద్యార్థుల బడి ఈడు వయసు ఉన్న ప్రతి గ్రామం లో ప్రాథమిక పాఠశాల ఉండాల్సిందేనన్న ప్రభుత్వ. ఈ నిర్ణయం తీసుకునట్లు ఆయన తెలిపారు. మండలంలో ప్రస్తుతం 45 ఎం పి పిఎస్, యూపి ఎస్ పాఠశాలలతో పాటు 4 కొత్త ప్రాథమిక పాఠశాలలు మొత్తం 49 పాఠశాలలు సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆ గ్రామం లో ఏదైనా ప్రభుత్వ భవనంలో లేదా గ్రామస్తులు చూచించిన ప్రయివేట్ భవనంలో ప్రారంభం చేయడం జరుగుతుందని అన్నారు. ఆ పాఠశాలకు అందు బాటులో పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయుని తాత్కాలికంగా డిప్యూటేషన్ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి ములుగు వారి ఆదేశాల మేరకు సోమవారం పాఠశాలలను ప్రారంభం చేయనున్నట్లు ఆయన తెలిపారు.



# దాస్యం ప్రణయ్ భాస్కర్ యాదిలో ఓరుగల్లు

**ఆయన రాజకీయం ఆదర్శం..,**

**స్ఫూర్తి దాయకం**

**ఘనంగా 28వ వర్ధంతి..,**

**68వ జయంతి వేడుకలు**

**ఓరుగల్లు ముద్దు బిడ్డ కు విగ్రహ**

**ఏర్పాటు కు డిమాండ్**




హన్మకొండ బ్యూరో జులై 6. ప్రభాత వార్త

మధ్య తరగతి కుటుంబ నేపథ్యం, బి సి సామాజిక వర్గం, బహుజనుల కోసం ఏదో చేయాలనే తాపత్రయం, ఆరాటం, అతి పిన్నా వయస్సులో మంత్రి వరించిన సాదా సిదా నాయకుడు దాస్యం ప్రణయ్ భాస్కర్.నేడు అయన 28వ వర్ధంతి, 68 జయంతి వేడుకలు ఓరుగల్లులో ఘనంగా జరిగాయి. దాస్యం



ప్రణయ్ భాస్కర్ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలి నగర ప్రజల చిరావాంఛ కోరిక.మాజీ మంత్రివర్యులు, ఓరుగల్లు ప్రజలకు అత్యంత సన్నిహితుడు స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి వర్ధంతి వేడుకలను దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన తనయుడు కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ తన తల్లి దాస్యం సబితా భాస్కర్, సోదరి బావ అపూర్వ రంజిత్ లతో కలిసి ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు.. తొలుత వద్దేపల్లిలోని వారి స్వగృహంలో పూజా కార్యక్రమాల అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తర్వాత వద్దేపల్లి గ్రామ ప్రణయన్న ఆప్తులు, అభిమానులతో కలిసి సుబేదారిలోని ప్రణయ్ మార్గ్ వద్ద ప్రణయ్ భాస్కర్ పటానికి పుష్పాంజలి ఘటించి నినాదాల నడుమ నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా అక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని దేశ ప్రధాని కొడుకుతో ఢీకొని గెలిచి సత్తా చాటిన ప్రణయ్ భాస్కర్ రాజకీయాల్లో ఎందరికో ఆదర్శప్రాయుడు అని అన్నాడు.అతి చిన్న వయసులోనే మంత్రి పదవిని చేపట్టి ప్రజలకు అత్యంత చేరువయ్యి ఆయన చేపట్టిన మంత్రి పదవికే వన్నె తెచ్చిన మహానేత ప్రణయ్ భాస్కర్ అని అన్నాడు.ఆయన ప్రాతినిధ్యం వహించిన హనుమకొండ నియోజకవర్గం పరిధి ఎంత విశాలమైనదో మనందరికీ తెలిసిందే. రవాణా వ్యవస్థ, కమ్యూనికేషన్ టెక్నాలజీ లేని ఆ సమయంలోనే ఆయన ప్రతి గడపను తాకుతూ ' అన్నా అంటే నేనున్నా ' భరోసానిచ్చిన గొప్ప నాయకుడి జయంతి వర్ధంతిని ప్రతి ఏటా ఇంత ఘనంగా నిర్వహించుకోవడం గర్వదాయకంగా ఉంది అని అన్నాడు.ఆదివారం రోజు ప్రణయ్ మిత్ర మండలి, ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహృదయ అనాథ వృద్ధాశ్రమం, కాజీపేట, డబ్బాల్, కుమార్ పల్లి మార్కెట్, ఎంజీఎం సర్కిల్, చామన్ ప్రాంతాల్లో అన్నదాన, రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం చాలా గర్వాంగా ఉందని అన్నారు.ఆయన ఏకైక రాజకీయ వారసుడిగా ఆయన ఆశయాల సారధిగా ఆయన చేయాలనుకున్న, మధ్యలో ఆగిన అంశాలను పూర్తి చేస్తానని అభినవ్ భాస్కర్ వ్యాఖ్యనించడం అందరిని





ఆకర్శించింది.అంతేకాక మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రధాత ప్రణయ్ భాస్కర్ అంటూ గత ముఖ్యమంత్రి కేసిఆర్, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు ఆయన సేవలను కొనియాడిన సందర్భాలను అయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఆయన స్ఫూర్తితోనే ఆయన రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తానని అభినవ్ అన్నారు..ఆయనకు ప్రభుత్వ పరంగా రావాల్సిన, దక్కాల్సిన గౌరవం వాస్తవికంగా జరుగలేదు. రాబోయే రోజుల్లో తప్పకుండా దానిని భర్తీ చేయడానికి చేయాల్సిన కార్యక్రమాలను ప్రకటిస్తాము అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రణయన్న ఆప్తులు, స్నేహితులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక మొహరం

చెన్నారావుపేట, జులై 6, ప్రభాతవార్త



త్యాగ నిరతికి ప్రతీకగా మొహరం నిలుస్తుందని పలువురు గ్రామ పెద్దలు అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో మొహరం పర్వదిన వేడుకలు ఆదివారం ఘనంగా ముగిసాయి. వారం రోజుల పాటు ముస్లిం సోదరులు పీరీలతో సందడి చేశారు. చివరి రోజు చెన్నారావుపేటలో స్థానిక గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగానికి ఐక్యతకు మత సామరస్యం పెంచేందుకు కృషి చేయాలన్నారు. మహ్మద్ ప్రవక్త మనువడు హుస్సేన్ అలీ మరణం కర్బల యుద్దంలో హత్య ఘటనల స్మరించుకుంటూ ముస్లింలు మొహరం వేడుకలు చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మజీదే మహ్మదీయ కమిటి అధ్యక్షులు ఎండి అయూం, మాజీ జడ్పి కోఆప్షన్ ఎండి.రఫి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మాజీ సర్పంచ్లు విజయరామరాజు, కుండె మల్లయ్య, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్యాదవ్, అంకూస్, జున్నుతుల మహేందర్రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి పద్మ, మెంతుల రమేష్, మాజీ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, ఎండి బాషు తదితరులు పాల్గొన్నారు.

## గురిజాలలో వైభవంగా బీరన్న బోనాల పండుగ

నర్సంపేట, జులై 6, ప్రభాతవార్త

మండలంలోని గురిజాల గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో వీరన్నస్వామి బోనాల పండుగను ఆదివారం వైభవంగా నిర్వహించారు. తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని కురుమ కులస్తులు మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి బీరన్న స్వామికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీరన్న ఆలయ కమిటి చైర్మన్ ఈర రాజ్కుమార్, కురుమ సంఘం అధ్యక్షుడు డ్యాక శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తలు బాలుక బాబు, అల్లి అనిల్, డ్యాక కుమారస్వామి, కారు లక్ష్మి, కుల పెద్దలు, గౌరవ సంఘం బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కేయూ 23వ స్నాతకోత్సవం విజయవంతం చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 6 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీలో సోమవారం జరుగనున్న 23వ స్నాతకోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్వి పిలుపునిచ్చింది. యూనివర్సిటీ ఇంచార్జి డా. జెట్టి రాజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్వి రాష్ట్ర సీనియర్ నాయకులు కత్తెరపల్లి దామోదర్, డా. పాలమాకుల కొమురయ్య మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతున్న యూనివర్సిటీ స్నాతకోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థి నాయకులుగా మేము హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బిఆర్ఎస్వి సమన్వయకులు డా.అరూరి రంజిత్, కందికొండ తిరుపతి రమేష్, సురేష్, వినేయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# మనా, నీల పతాకా అవతారంగా శ్రీ భద్రకాళి

## 11వ రోజుకు చేరుకున్న శ్రీ భద్రకాళి శాకాంబరి ఉత్సవాలు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు ఆదివారం పదకొండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం++ 05 00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట తిథిమండల దేవతా యజనంలో భాగంగా కాళీ క్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని "మనా" గాను షోడశీ క్రమాన్ననుసరించి జ్ఞానశక్తిని "నీలపతాకా " నిత్యగాను అలంకరించి పూజారాధనలు జరిపారు. దశమహావిద్యలలో అద్యవిద్యయైన కాళీ సవర్యా క్రమంలో ఏకాదశికి అధిదేవత ఘనా. ఈ ఘనా అమ్మవారు మేఘాలను రంజింపజేసి వర్షింపజేస్తుంది. ఈమెనే అమృతవర్షిణి అనికూడా అంటారు. సకాలంలో వర్షాలు పడటానికి అతివృష్టి, అనావృష్టి లేకుండా సువృష్టి కలిగి సుభిక్షమవడానికి ఈమె అనుగ్రహం ప్రధానంగా కావాలి నీలపతాకా అమ్మవారు వర్షాలను అడ్డుకునే అసురీ శక్తులను ధ్వంసం చేస్తుంది. ఈమె నీలవర్ణము కలిగిన పతాకమును కలిగియుంటుంది. ఆ పతాకమును చూచిన వెంటనే వర్షాలను ఆటంకపరిచే శక్తులు దూరంగా పారిపోతాయి. కాబట్టి నీలపతాకా అమ్మవారిని ప్రజలు బాగా ఆరాధిస్తారు. ఆదివారం తొలి ఏకాదశి కావడంతో భక్తులు దేవాలయానికి అధిక సంఖ్యలో వచ్చారు. ఈ రోజు నుండి విష్ణుమూర్తి పాలకడలిలో శేష పాన్పుపై నాలుగు నెలల పాటు నిద్రిస్తాడు. ఈ సమయంలో విష్ణుమూర్తి సోదరియైన జగన్మాత ఈ నాలుగు నెలలు విష్ణుమూర్తి యొక్క పరిపాలనా బాధ్యతలు నెరవేరుస్తూ ప్రజలకు సుఖ సంతోషాలను కలిగిస్తుంది. అందుకే ఈ నాలుగు నెలల ఆస్తికులు జగన్మాత పరివారాన్ని అనగా గణపతిని, శంకరుడిని, అమ్మవారిని ఇతోదికంగా ఆరాధిస్తారు. ఈ నాలుగు నెలలు ఎక్కడ చూసినా భగవదారాధన ఎక్కువగా ఉంటుందని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. దేవాలయానికి విచ్చేసిన అశేష భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు, ఈఓ శ్రీమతి శేషుభారతిలు పర్యవేక్షి ంచారు.



# వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ లో ప్రపంచ జోనోసిస్ దినోత్సవం

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త

పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం ఆ ధ్వర్యంలోని వెటర్నరీ కళాశాల మామునూరు, వరంగల్లో ఏర్పాటు చేసిన వెటర్నరీ క్లినికల్ కాంప్లె క్స్ (జుదిది)లో ప్రపంచ జోనోసిస్ దినోత్సవాన్ని జరుపుకున్నట్లు అసోసియేట్ ప్రొఫెసర్, హాస్పిటల్ హెడ్ డాక్టర్ జి .అంబిక ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా రోగ నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఇఫ్తికర అహ్మద్, జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ బా లకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జునోసిస్ అనగా జంతువుల నుండి మనుషులకి, మనుషుల నుండి జంతువులకు సంక్రమించే అంటూ వ్యాధులు అని తెలియజేశారు. 1885 జూలై 6న లూయిూ పాశ్చర్ అనే ఫ్రెంచ్ శాస్త్రవేత్త పిచ్చికు క్కకా టుకు గురైన తొమ్మిదేళ్ల బాలునికి మొట్టమొదటిసారిగా తాను తయా రు చేసిన ఆంటీ రేబిస్ టీకా వేసి సఫలీకృతులు అయ్యారన్నారు ఆ రోజు నుంచి ఇప్పటి వరకు ప్రతి యేడాది జులై 6వ తేదీన "వరల్డ్ జూనోసిస్ డే"గా నిర్వహించు కోవడం ఆనవాయితీగా వస్తోంద న్నారు. అంతేకాకుండా రేబిస్ వ్యాధి నివారణకు సకాలంలో వ్యాక్సిన్ తీసుకోకపోతే ప్రాణానికే ప్రమాదం అని చెప్పారు. అసోసియేట్ ప్రొఫె సర్ , హెడ్ డాక్టర్ అంబిక మాట్లా డుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు ప్రతి సంవత్సరం వరల్డ్ జునోసిస్ డే నాడు ఒక థీమ్ చెప్తున్నారన్నారు .అదేవిధంగా ఈ సంవత్సరం స్లోగన రెబిస్ వ్యాధి జూనోటిక్ వ్యాధులలో అత్యంత ముఖ్యమైనది, ఈ రెబీస్ వైరస్ బారిన పడకుండా ఉండాలంటే పెంపుడు కుక్కలకు, వీధి కుక్కలకు రెబీస్ టీకా వేయడం ద్వారా దీన్ని అరికట్టవచ్చు అన్నారు. జూనోటిక్ వ్యాధులు మనుషులకు రావటానికి ఎన్నో మార్గాలు ఉన్నా యని, పశువులు, మేకలు, గొర్రెలు, కుక్కలు, పిల్లులు, పందులు, కోళ్ల, పక్షులను పెంచేవారు, జంతు ప్రయోగశాలలు, వ్యాధి నిర్ధారణ కేంద్రాల్లో పనిచేసేవారు, పశువైద్యశాల సిబ్బంది, చర్మం, తోళ్ల పరిశ్రమల్లో, ధాన్యపు గిడ్డంగుల్లో పనిచేసే వారు ఈ జోనోటిక్ వ్యాధు లకు వేగంగా గురవుతుంటారన్నారు. కావున ఇటువంటి సంక్రమిత రోగాల రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వ్యాధి సోకిన జంతువులు, కోళ్ల మాంసం తినకూ డదన్నారు. పూర్తిగా ఉడికిన మాం సాన్ని మాత్రమే తినాలని, సరిగా ఉడకని గుడ్లను తినకూడదన్నారు చెడిపోయిన అపరిశుభ్రమైన పాలు, మాంసం, గుడ్లు తీసుకోకూడదన్నారు. వ్యాధి సోకిన పశువుల పాలను సేవించకూడదన్నారు. పాలను భాగా మరిగించి తాగాలి. పాడి పశువులను, జంతువులను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలి. పశువులు, జంతువులు, పక్షులు, కోళ్లకు కాలానుగుణంగా ఇవ్వాల్సి న వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా చేయించాలీ, పాలను క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా ప్రాథమికంగా పరీక్షి ంచాలి మరియు పాల ఉత్పత్తిలో పరిశుభ్రత పాటించాలని మరియు సంక్రమిత వ్యాధులు పశువుల నుండి మనుషులకు ముఖ్యంగా సంక్రమించే వ్యాధుల గురించి అదేవిధంగా వాటి బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు టీకాల గురించి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో 300 కు పైగా పెంపుడు జంతువులకు యాంటీ రేబిస్ టీకాలు వేయడం, ఉచితంగా మందుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో విసిసి హెడ్ డాక్టర్ అంబిక, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాజశ్రీ, డాక్టర్ శశాంక్, డాక్టర్ యశస్విని, డాక్టర్ నమ్రత, డాక్టర్ అరవింద్, డాక్టర్ అనుష, బోధనేతర సిబ్బంది, వెటర్నరీ విద్యార్థిని విద్యార్థులు, మరియు వివిధ డ్రగ్స్ కంపెనీ వారు పాల్గొన్నారు.




# జీవో 282ను ఉపసంహరించుకోవాలి

జనగామ టౌన్, జూలై 6 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిన్నటి రోజున కార్మికుల పనిగంటలు పెంచుతూ విడుదల చేసిన జీవో నెంబర్ 282 ఉపసంహరించుకోవలని సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాడు పోరాట సాధించుకున్న 29రకాల కార్మిక చట్టాలను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రద్దుచేసి 4లేబర్ కోడ్లు గా చేసి దేశంలో ఉన్న కార్మికుల్ని కట్టు బానిసలుగా చేసే కుట్రలు చేస్తుందని, అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాపకింది నీరు లాగా నిన్నటి రోజున పని గంటలు పెంచుతూ 282 జీవోను విడుదల చేయడం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. ఒకపక్క దేశంలో భారత కార్మిక సంఘాలు జులై 9న దేశవ్యాప్తంగా కార్మికుల్ని ఐక్యం చేసి నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెలో భాగస్వామ్యం అవుతూనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పూనుకోవడం తన నిజస్వరూపం ఏమిటో తెలుస్తుంది అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 282 ను వెంటనే ఉపసంహరించుకొని కార్మికులకు అండగా నిలవాలని తెలిపారు.




# ప్రభుత్వ పథకాలను స్వయం సాయక బృందాలు సద్వినియోగం చేసుకోవాలి

## బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించాలి

## మహిళలు ఆస్తుల కల్పనకు కృషి చేయాలి

## సెర్ప్ సిసి గోలి కొమురయ్య, బ్యాంక్ మేనేజర్ సౌజన్య

వరంగల్ బ్యూరో జూన్ 6:



మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంకు రుణాలు పొంది, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆస్తుల కల్పనకు కృషి చేయాలని అందుకు వీవోఏలు శ్రద్ధ చూపాలని టీజీబి బ్యాంక్ ఇల్లంద మేనేజర్ బి సౌజన్య గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్యలు అన్నారు. ఆదివారం ఇల్లందలో సిబిఆర్ఎం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ బ్యాంకు ద్వారా రుణాలు పొందిన సంఘాల సభ్యులు నిర్ణీత వాయిదాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. నెలసరి సమావేశాలలోనే వాయిదాలు చెల్లించేలా వివో ఏలు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ప్రత్యేక రుణాలతో మరింత ప్రోత్సహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ధనలక్ష్మి వివో ప్రతినిధులు వివోఏలు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా ఏకాదశి పూజలు

చిల్పూర్, జూలై 6 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీబుగులు వెంకన్న స్వామి సన్నిదిలో తొలిఏకాదశి సందర్భంగా ఆదివారం స్వామివారికి ప్రత్యేక అలంకరణలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారిని బి. లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి దర్శనమునకు వివిధ ప్రాంతాల నుండి పట్టణల నుండి భక్తులు భారీగా తరలివచ్చి బుగులు వెంకటేశ్వరస్వామి వారు ప్రత్యేక అలంకరణలో, భక్తులకు దర్శనం ఇచ్చారు. దేశ ప్రజల సుభిక్షం మేరకు రైతులసంక్షేమం నిమిత్తం ఈ సంవత్సరం పంటలు బాగా పండాలని మూలవిరాట్ స్వామివారి ని పత్తితో అలంకరణ, ఉత్సవ మూర్తులు శేష అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేశారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారిని దర్శించుకున్న భక్తుడు ఆవుల ప్రశాంత్ మధురి, వరంగల్ వాస్తవ్యులు దేవాలయంలో బుకింగ్ కౌంటర్ ఏర్పాటు చేయుటకు గాను సుమారు రూ.60వేలు విరాళం అందచేశారు. అలాగే స్వామి వారికి ప్రత్యేక అలంకరణకు సహకరించిన దాతలు ఇ.శ్రీధర్ రూ.7వేలు, గుల్లపల్లి శ్రీనివాస్ భవాని దంపతులు రూ.3వేలు అందచేశారు. కార్యక్రమంలో భాగంగా దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్త మండలి సభ్యులు గోలి రాశేఖర్, వేముల వెంకటేశ్వర్లు, గణగోని రమేశ్, జూనియర్ అసిస్టెంట్ మోహన్, అర్చకులు బి.రవీందర్ శర్మ, సౌమ్యత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నతమైన వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 6 ప్రభాతవార్త :** బాబు జగజ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఎంపిడివో కార్యలయం ముందుగల బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహంవద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ దేశచరిత్రలో ఓ అపూర్వమైన నాయకుడు అని, స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక సమానత్వానికి ప్రాతినిధ్యంగా, అసంఖ్యాక శ్రమజీవుల గొంతుకగా తన జీవితాన్ని అంకితమిచ్చిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదన్నారు. వర్ణ వివక్షకు ఎదురైన ఓ నిరుపేద రైతు కుమారుడు, తన ప్రతిభతో దేశ ఉపప్రధానిగా ఎదగడం అత్యంత ప్రేరణాత్మక ఉదాహరణ అన్నారు. ఆయన చూపిన మార్గం నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఆయన వ్యవసాయ రంగంలో తీసుకువచ్చిన సంస్కరణలు, రక్షణ మంత్రిగా దేశ రక్షణను బలోపేతం చేసిన నిర్ణయాలు భారత రాజకీయం మీద చెరగని ముద్రవేశాయన్నారు. ఆయన జీవితం ఓ పాఠశాల. సామాజిక న్యాయం, బహుజన సంక్షేమం కోసం జీవితాంతం పాటుపడిన మానవతావాది. జగజ్జీవన్‌రామ్ చూసిన సమానత్వ భారతం కోసం మనమంతా పోరాడాలన్నారు. యువత, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు అందరూ ఆయన ఆదర్శాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు,

# దాత రమణారెడ్డి సహకారంతో స్వాగత తోరణం నిర్మాణం

**భూమిపూజ ప్రారంభం**

**- అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి**



**బచ్చన్నపేట, జూలై 6 ప్రభాతవార్త :** కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని ఆలయ కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని బచ్చన్నపేట సిద్దిపేట రహదారిలో ఉన్న పాత స్వాగతతోర్నం తొలగించి కొత్తది నిర్మాణం చేసేందుకు దాత ముందుకు రావడం అభినందనీయమన్నారు. సిద్దిపేటకు చెందిన వలాద్రి చేసేందుకు దాత ముందుకు రావడం అభినందనీయమన్నారు. సిద్దిపేటకు చెందిన వలాద్రి చందన రమణారెడ్డి, కుటుంబ సభ్యులు అనురాన్‌రెడ్డి, ఆదిత్యరెడ్డిలు, ఈవో వంశీ, ఆలయ ప్రధాన పూజారి ఓంనమశివాయ, పాలక మండలి సభ్యులు పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాత రమణారెడ్డి రూ.10.50లక్షలతో నిర్మించ తలపెట్టిన డబుల్ కమాన్ నిర్మాణానికి ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. స్వయంభూ సిద్దేశ్వరాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలన్నారు. కోరిక కోర్కెలు తీర్చే ఈశ్వరుడు సిద్దేశ్వరడని అన్నారు. అందుకే భక్తులు ఆలయ అభివృద్ధికి ముందుకు వస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పాలకమండలి డైరెక్టర్లు నిమ్మ కరుణాకర్ రెడ్డి, రాములు, శ్రీనివాస్ రెడ్డి, రాజయ్య, రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు జంగిటి విద్యానాథ్, సర్పంచుల పోరం మాజీ మండల అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, పలు పార్టీల నేతలు మాసపేట రవీందర్రెడ్డి, గంగరబోయిన మహేందర్, మహిపాల్ రెడ్డి, రాజిరెడ్డి, సోమిరెడ్డి, ఆల్వాల ఎల్లయ్య, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు. దాత రమణారెడ్డికి ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరపున చైర్మన్, ఈవోలు కృతజ్ఞతలు తెలిపారు.

## మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభం

**జనగామ టౌన్, జూలై 6 ప్రభాతవార్త :** స్థానిక ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) జనగామలో ఇటీవల అడ్మిషన్ తీసుకున్న మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యాయని, విద్యార్థులు తరగతులకు తప్పక హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరంలోకి అడ్మిషన్ పొందలేకపోయిన విద్యార్థులు కళాశాలలో తమ పేరు నమోదు చేసుకోవాలని, వారికి ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ తర్వాత జరిగే దోస్త్‌లో అడ్మిషన్ కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా రెండవ, మూడవ సంవత్సరం విద్యార్థులు కూడా తరగతులకు సక్రమంగా హాజరుకావాలని కోరారు.

## సోమేశ్వరాలయంలో తొలి ఏకాదశి పూజలు





**పాలకుర్తి, జూలై 6 ప్రభాతవార్త :** తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని శ్రీ చండికా సమేత శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ఆదివారం వైభవంగా పూజలు నిర్వహించారు. మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకంతో పాటు అర్చకుల మంత్రోచ్ఛారణల మధ్య విశేష అలంకరణ నీరాజనం, మంత్రపుష్పములు తీర్థప్రసాదన వితరణ చేపట్టారు. వల్మిడి శివారులోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలను మామిడి తోరణాలతో అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు దేవగిరి లక్ష్మణ్ణ, డివిఆర్ శర్మ, దేవగిరిఅనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సుందరాచార్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన సీపీఎం నాయకులు

**జనగామ టౌన్, జూలై 6 ప్రభాతవార్త :**



ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సీపీఎం జనగామ జిల్లా నాయకత్వంతో కలిసి సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఎదురవుతున్న పలు ప్రజాసమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు, యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్ తదితరులు ఉన్నారు..

## 8న తనీలాల వేలంపాటలు

**బచ్చన్నపేట, జూలై 6 ప్రభాతవార్త :** ఈనెల 8న తలనీలాల బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఈవో చిందం వంశీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మూడుసార్లు తలనీలాల టెండర్ పెట్టినా గాని నిబంధనల ప్రకారం వ్యక్తులు లేకపోవడం, సరైన టెండర్ రాకపోవడం వలన వాయిదాలు పడ్డాయి. ఈనెల 8వ తేదీన తలనీలాల టెండరు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆలయం చైర్మన్ మల్లారెడ్డి, ప్రధాన పూజారి ఓం నమశ్శివాయ, పాలకమండ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## దుర్గామాతకు పాలాభిషేకం



**నర్మెట, జూలై 6 ప్రభాతవార్త :** నర్మెట మండలకేంద్రంలోని దుర్గామాతకు తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని దుర్గామాత ఆలయ చైర్మన్ భూస అంజయ్య సతీమణి రేణుక కుమారుడు ప్రవీణ్‌తో కలిసి ఆదివారం పాలాభిషేకం చేసి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగాపండి పిల్లాపాపలు చల్లంగా ఉండాలని, గ్రామ ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు.

## బాలరాజు కుటుంబానికి అండగా ఉంటాం



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 6 ప్రభాతవార్త :** ఇటీవల మరణించిన స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్సీకాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రిటైర్డ్ ఆర్టిసి కార్మికులు సింగపురం బాలరాజు కుటుంబానికి అండగా ఉంటామని స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిర అన్నారు. సింగపురం ఇందిర ఆదేశాల మేరకు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబానికి క్వింటాల్‌బియ్యం అందజేశారు. కుటుంబ సభ్యుడైన సింగపురం బాలరాజు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సింగపురం నాగయ్య, ఘనపూర్ మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోష్న, మండల మాజీ ఎంపీటీసీల పురం అధ్యక్షులు సింగపురం దయాకర్, యూత్ నాయకులు సింగపురం ప్రత్యూష్, అభిలాష్, సందీప్, మాతంగి దేవయ్య, మాతంగి వెంకటయ్య, సింగపురం రఘు, సింగపురం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిషరీస్‌పై ఆర్టికల్ రాసి మత్స్యశాఖమంత్రికి అందచేసిన డా.మాచర్ల రక్షిత



**జనగామ కల్చరల్, జూలై 6 ప్రభాతవార్త :** హైదరాబాదులోని ఇండియన్ టూరిజం ప్లాజాలో నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలోని బొమ్మెర గ్రామ వాస్తవ్యులు ఎంబీఎస్ డాక్టర్ మాచర్ల రక్షిత ముదిరాజ్ ఫిషరీస్ మీద ఆర్టికల్ రాసి మత్స్యశాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు ఆదివారం అందచేశారు. మత్స్య పరిశ్రమతో సాధారణ మత్స్యకారుల జీవనం దేశం యొక్క తలసరి ఆదాయం ఏ విధంగా పెరిగి ప్రపంచ దేశాలలో భారతదేశం మొదటి స్థానంలో ఉంటుందని ఆర్టికల్‌ను తన అహర్నిశలు కష్టపడి రాసి మంత్రికి అందచేయడం జరిగిందని డాక్టర్ మాచర్ల రక్షిత తెలియచేశారు.

# ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిజెపి

నర్సంపేట, జులై 6, ప్రభాతవార్త

ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి పార్టీ విధానాలకు వ్యతిరేకంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలందరు పాల్గొనాలని ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు మొగిళిచర్ల సందీప్ పిలుపునిచ్చారు. ఆదివారం నర్సంపేటలోని కొమురం బీమ్ సెంటర్లో కరపత్రం ఆవిష్కరించి మొగిళిచర్ల సందీప్ మాట్లాడుతూ కార్పొరేటర్లకు దేశ సంపదను కట్టబెట్టేందుకే బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను మారుస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని విమర్శించారు. దేశవ్యాప్తంగా 44 కోట్ల మంది కార్మికులు బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ



సార్వత్రిక సమ్మె చేస్తున్నారని తెలిపారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని, అధిక ధరలు తగ్గించాలని, ఉపాధి హామీ చట్టం రక్షణకు మహిళలపై జరుగుతున్న దాడులు ఆపాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో భాగస్వామ్యం కావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరిస్తూ రాజ్యాంగంపై, ప్రతిపక్షాలపై, రచయితలు, మీడియాపై తీవ్రమైన దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలోకి కూడా కార్పొరేట్ శక్తులను తీసుకురావడం కోసం మోడి ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. దేశాన్ని ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ చలం, మంద మధు, ఆకులపల్లి రాజు, వ్జంగి రాజేంద్రచారి, ఎండిపాషా, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి

నర్సంపేట, జులై 6, ప్రభాతవార్త

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఈ నెల 9న చేపట్టిన జాతీయ సమ్మెకు బహుజన రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దుతు ప్రకటించినట్లు బహుజన రాజ్యాధికారం పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య అన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటణ ద్వారా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు కొమ్ముకాస్తూ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయలని అన్ని కార్మిక సంఘాలు సంస్థలు నిర్వహించే సార్వత్రిక సమ్మెలో బహుజన కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కట్ట మరమ్మత్తు పనులను ప్రారంభించిన పిసిసి సభ్యులు

నెక్కొండ, జులై 6, ప్రభాతవార్త



మండలంలోని అలంకానిపేట గ్రామంలో చెరువుకట్ట మరమ్మత్తు పనులను పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరిష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, అలంకానిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి శ్రవణ్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సముద్రాల కనకయ్య, ఎస్సీ సెల్ మండల అద్యక్షులు ఎడంపాక ప్రకాశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల కిష్టయ్య, కోల నరేష్, ఇదంపాక అన్వేష్ సముద్రాల మల్లయ్య, పూచేరి యాకయ్య, కొమ్ము దయాకర్, మాజీ ఎంపిటిసి రామ్మూర్తి, గాజుల కృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని మోపా ముదిరాజ్ పరామర్శ

దుగ్గొండి, జులై 6, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన దండు లక్ష్మి గుండెపోటుతో ఆదివారం మృతిచెందారు. మృతురాలి కుమారుడు మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్‌ప్రొఫేషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి కుటుంబాన్ని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులిదేవేందర్ ముదిరాజ్ ప్రార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ ఏ బిడ్డకు ఆపద వచ్చిన నేను ఉంటానంటూ ముందుకు వచ్చి సహాయం అందించే విధంగా చేస్తామన్నారు. ముదిరాజ్‌ల యూత్ ఐకాన్ మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ ఎంపి నీలం మధు ముదిరాజ్ దండు చిరంజీవిని ఫోన్‌లో మాట్లాడి అండగా ఉంటానని ఓదార్చారు. ఈ పరామర్శలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, చిరుత వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణ, సలహాదారులు పులి ప్రభాకర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు పల్ల రవీందర్, ప్రధాన కార్యదర్శి పులి రాజేష్, గౌరవ అధ్యక్షులు పులి సదానందం, యాదగిరి, పిట్టల కుమార్, ఒరుగంటి తిరుపతి, జటబోయిన రాజేందర్, దండు అశోక్, జినుకల రజినీకర్, దండు తిరుపతి, నర్సింహస్వామి, శ్రీనివాస్, శ్రావణ్, దోని చేరాలు, దండు శ్రీనివాస్, దండు రవి, దండు నర్సయ్య, సోనబోయిన రాజు, సంపత్, దండు కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయాలి

నర్సంపేట, జులై 6, ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికల దృష్టా బూత్ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయాలని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షు, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో పాల్గొని సంస్థాగత నిర్మాణంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలోని పెండింగ్‌లో ఉన్న బూత్ కమిటీలను ఏర్పాటు చేసి త్వరలో స్థానిక సంస్థళ ఎన్కిలు ఉన్నందున బూత్ కమిటిలను పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు.

## శ్రీద్వారకా వేణుగోపాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నర్సంపేట, జులై 6, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీద్వారకా వేణుగోపాల వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మూలవిరాట్ స్వామికి ఉదయమే పంచామృత అభిషేకం విశ్వక్షేన కళశపూజా అనంతరం 10 గంటలకు లక్ష పూష్పార్చన కార్యక్రమాది హోమ క్షతువు విశ్వశాంతికై వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు, శ్రీధర్మచార్యులు, ఆలయ కమిటీ పెద్దలు, దాతలు మధ్య పూజాధికారులు ఘనంగా జరిగాయి. ఇట్టి వేడుకల్లో లక్ష్మీఅష్టత్తర శ్రీవిష్ణు సహస్త్ర నామ పూజాధికాలు నర్సంపేట వికాత తరంగణిశాఖ సభ్యులు మహిళలు, పారాయణం చేశారు. తొలి ఏకాదశి విశిష్టతను శయన ఎకాదశి అని విష్ణుమూర్తి యోగ నిద్రలోకి వెలుతాడని అట్టి శుభసమయంలో భక్తులు దీక్ష తీసుకొని భక్తి ఉంటే శుభములు చేకూరుతాయని శ్రీధరాచార్య పురోహితులు తెలిపారు. అనంతరం తీర్ధ ప్రసాద వితరణ చేపట్టారు.



## బీరన్నబోనమెత్తిన ఎమ్మెల్యే దొంతి

దుగ్గొండి, జులై 6, ప్రభాతవార్త

పంటలు బాగా పండాలని గొల్లకొరుమలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని బీరన్నబోనాలు ప్రతి సంవత్సరం నిర్వహించే బోనాల పండుగ సందర్భంగా ఆదివారం మండలంలోని గిర్నిబావిలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బీరన్న బోనమెత్తడంతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన బీరన్నకు తొలి ఏకాదశిని పురస్కరించుకొని వేడుకలు నిర్వహించడం ఆనవాయితి. ఈ ప్రాంత ప్రజలు సు:ఖసంతోషాలతో ఉండి వర్షాలు బాగా కురిసి సమృద్ధిగా చెరువులు నిండి రైతుల పంటలు బాగా పండాలని దేవున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, కురుమ సంఘం అధ్యక్షుడు బండారి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, ఉపకుల పెద్దమనిషి బుడిగొండ చంద్రయ్య, కోరె రాజేష్, నరిగె ఐలయ్య, కోరె మల్లయ్య, కొక్కరకొండ ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, భరత్, కొక్కరకొండ రమేష్, అమ్మరవి, పాల్గొన్నారు.



## పలు గ్రామాల్లో కన్నుల పండుగగా బీరన్న బోనాల వేడుకలు

చెన్నారావుపేట, జులై 6, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో బీరన్న బోనాల వేడుకలు ఆదివారం కన్నుల పండుగగా జరిగాయి. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గొల్లకురుమ కులస్తులు సాంప్రదాయ బద్దంగా వేడుకలు జరుపుకున్నారు. మండల కేంద్రం చెన్నారావుపేట కట్టయ్యపల్లి, అమీనాబాద్‌తో పాటు ఆయా గ్రామాల్లో గొల్ల కురుమలు భక్తి శ్రద్దలతో వేడుకలు జరుపుకున్నారు. బ్యాండు మేళాలు డప్పు చప్పుళ్లతో గొల్ల కురుమ మహిళలు బోనాలతో బీరన్న ఆలయాలకు బోనాలతో తరలివెళ్లారు. పాడిపంటలు కుటుంబ సభ్యులతో చల్లంగా ఉండాలంటూ దేవున్ని వేడుకున్నారు. బంధువులు కుటుంబ సభ్యులు తరలిరాగా సందడి వాతావరణం నెలకొంది.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



*భూపాలపల్లి, జూలై 06, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు కార్యక్రమ కన్వీనర్ మునెందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు దొంగల రాజేందర్ హాజరై ముందుగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూరాష్ట్రభక్తికి ప్రతీక డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భారతదేశ ఏకత్వం కోసం తన ప్రాణాలను అర్పించిన మహానాయకుడు అనేక దేశం – ఒక నిబంధన – ఒక ప్రధాని" అనే నినాదాన్ని ముందుంచారు. ఆర్టికల్ 370 కు వ్యతిరేక పోరాటం జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి (ఆర్టికల్ 370)కు వ్యతిరేకంగా ఉద్యమించి, జైల్లో ఉన్నప్పుడు ఆయన మరణించారు అని వారు అన్నారు. ఆయన బలిదానమే ఆర్టికల్ 370 రద్దుకు ప్రేరణ అయిందని, భారతీయ జనసంఘ్ స్థాపకుడు1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించి భారతదేశంలో జాతీయవాద రాజకీయాలకు బీజం వేశారు.నేడు బీజేపీ అతని భావజాలాన్ని తీసుకెళ్తూ అభివృద్ధి సాధిస్తోంది. అద్భుతమైన విద్యావేత్తతికొద్దీ వయసులో కోల్‌కతా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ అయ్యారు. విద్య రంగంలో పలు సేవలు అందించారు.జాతీయ ఐక్యతకు నడకబాట దేశాన్ని విభజనకు గురిచేసే విధానాలకు, ప్రత్యేక హక్కులకు తీవ్రంగా వ్యతిరేకించారు. సమానత్వానికి, భారత రాజ్యాంగ విలువలకు ఆయన మార్గదర్శకత్వం ఇచ్చారు. బలిదానం ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుంది. జూన్ 23 – ముఖర్జీ బలిదాన దినోత్సవం,జూలై 6 –జన్మదినోత్సవంఈ రెండు రోజులు బీజేపీకి ప్రేరణాత్మకమైనవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామల మధుసూదన్ రెడ్డి, తుమ్మేటి రామ్ రెడ్డి, మాచనేని రవీందర్, కంచం నరసింహామూర్తి, శీలం రాజు, మామిడాల శ్రీధర్, గట్ల శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, రాసాకట్ల సందీప్ పాపయ్య మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ర్యాంకర్‌కు సన్మానం

*భూపాలపల్లి, జూలై06, ప్రభాతవార్త*



నీట్ (మెడికల్)లో ఆలిండియా 226వ ర్యాంకు సాధించిన మేకల వినయ్‌ని సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ గడిపే చక్రపాణి శాలువా కప్పి సన్మానం చేశారు. వరంగల్ దేశాయ్‌పేట్‌కు చెందిన సామాన్య కుటుంబంలో పుట్టిన మేకల వినయ్ ఆలిండియా స్థాయిలో 226వ ర్యాంకు సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ 19వ డివిజన్ మాజీ కార్పోరేటర్ బొట్ల సదానందం, డాక్టర్ పెంబర్తి సతీష్, పల్లవి, డాక్టర్ గడిపే శేఖర్‌పాణి, డాక్టర్ గండబోయిన రజిత పాల్గొన్నారు.

## బీరన్న స్వామి బోనం ఎత్తిన ఎమ్మెల్యే గండ్ర

### గాంధీనగర్ లో ఘనంగా

### బీరన్న స్వామి బోనాల ఉత్సవాలు

*గణపురం జూలై 6 ప్రభాతవార్త*



మండలంలో తొలి ఏకాదశి పర్వదినం పర్వదినాన గొల్ల కురుమలు బీరన్న స్వామికి భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పిస్తారు. ఆదివారం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో జరిగిన బీరన్న స్వామి బోనాల ఉత్సవాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజల్తో కలిసి బోనం ఎత్తి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతలు,మాజీ సర్పంచ్, గ్రామస్తులు, కురుమలు శాలువాలు కప్పి పూల బొకేలు అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతీక బోనాలు అని తెలిపారు. బోనాల పండుగను అందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలను బీరన్న స్వామి చల్లంగా చూడాలని ఎమ్మెల్యే వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గొల్ల కురుమలు తదితరులు పాల్గొన్నారు



## శ్యామ ప్రసాద్ ముఖర్జీ జీవిత చరిత్ర దేశ ప్రజల కు ఆదర్శం

### బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్

*చిట్యాల, జూలై 6 ప్రభాతవార్త :*



శ్యామ ప్రసాద్ ముఖర్జీ జీవిత చరిత్ర భారత దేశ ప్రజలకు ఆదర్శమని బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ చిట్యాల మండల శాఖ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ 124వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఆయన జీవితం దేశం కోసం పరితపించేదని పేర్కొన్నారు. దేశాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలి, ఏ లా ముందుకు నడవాలి అనే ఆలోచన నుండి పుట్టినటువంటి జనసంఘ్ స్థాపించి, ఈరోజు భారతీయ జనతా పార్టీ గా అవతరించిందని తెలిపారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నటువంటి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయన ఆలోచనలకు తగ్గట్టుగా ఆనాడు 370 ఆర్టికల్ ను రద్దు చేయాలని ఉద్యమాలు చేసి ప్రాణ త్యాగం చేసినటువంటి గొప్ప మహనీయుడని కొనియాడా రు. దేశంలో ఒకే ప్రధాని ఉండాలని, అతడే దేశభక్తుడని రాజకీయ రాజనీతిజ్ఞుడుగా ఒక విద్యావేత్తగా అనేక సంఘసంస్కరణలో పాల్గొని దేశం ఒక ముఖ చిత్రాన్ని మార్చేయాలని కలలుగన్న మహనీయుడని గుర్తు చేశారు. ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, బిజెపి సీనియర్ నాయకులు గుండ సురేష్, సాదా సదానందం, రమేష్, రాయని శ్రీనివాస్, అనుప మహేష్, గుర్రపు రవి, వెంకటేశ్వర్లు, కలచర్ల కిషోర్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీపిపి రీజినల్ కమిటీ

*గణపురం జూలై 6 ప్రభాతవార్త*

జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ కు కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కేటిపిపికి వచ్చిన సంజయ్ కుమార్ ను గోదావరి గెస్ట్ హౌస్ లో కేటిపిపి టీవీస్ ఈఈయూ 327 ఐఎన్టియూసి జెన్కో కంపెనీ అధ్యక్షులు పిన్నింటి మాధవరావు, రీజనల్ కమిటీతో కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో జెన్కో రీజనల్ అధ్యక్షులు సముద్రాల రాజు, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్, ఉపాధ్యక్షులు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీరన్న బోనాల పండుగ

*భూపాలపల్లి, జూలై06, ప్రభాతవార్త*



తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో కురుమల ఆరాధ్య దైవం శ్రీ బీరన్న గుడి వద్ద కురుమ కులస్తులు ఘనంగా నిర్వహించారు. డోలు చప్పుల్లతో ఊరేగింపుగా వచ్చి ఘనంగా వచ్చి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద కోరే కుమారస్వామి, గుడి పూజారి కోరే సుధాకర్, పిక్కల్ల సారయ్య, వేవెల్ల మల్లయ్య, అల్లి చేరాలు, కంచ రాజేందర్, కోరే రాంబాబు, మదిర కోంరయ్య, కంకల మదు, కృష్ణమూర్తి, కంబాల రాజయ్య, ఎగ్గటి కుమారస్వామి, ఎగ్గటి రమేష్, అమృత అశోక్, కెంచ లక్ష్మణ్, పోతరాజు రవిభాస్కర్, బండి మల్లయ్య, గుంటి గట్టయ్య, విరముష్టి కోమురయ్య, నరిగే సమ్మయ్య, బుర్రి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళ లో ఘనంగా తొలి ఏకాదశి పూజలు

### భారీగా తరలివచ్చిన భక్తులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ

*గణపురం జూలై 6 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఉదయం గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహిం చగా ఏడాది లో తొలి పండుగ కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



# మున్నేరు ప్రాజెక్టు నీటిని సమీప ప్రాంతాలకే తరలించాలి

## -రౌండ్‌టేబుల్ సమావేశంలో

## నాయకుల డిమాండ్




*బయ్యారం,జూలై6,ప్రభాతవార్త:*

మున్నేరు ప్రాజెక్టు ఈ ప్రాంత ప్రజల ఐదున్నర దశాబ్దాల కల అని గార్ల, బయ్యారం, డోర్నకల్, కురవి, కామేపల్లి తదితర మండలాల సాగునీటి అవసరాల కోసం డిజైన్ చేయబడ్డ ప్రాజెక్టును ఇప్పుడు ఇక్కడ ఒక్క ఏకరాకు కూడా నీరు ఇవ్వకుండా పాలేరుకు తరలించుకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయా పార్టీల నాయకులు విమర్శించారు. ఆదివారం బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి నాయకులు జడ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, టిజెఎస్ రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్‌రావు, విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల విశ్వలు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల డిమాండ్ మేరకు 1969లో నాటి ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య ప్రాజెక్టు సర్వే కోసం రూ.ఒక లక్ష కేటాయించారని, 1985లో టిడిపి ప్రభుత్వం ఈ సర్వే కోసం రూ.10లక్షలు కేటాయించిందని, 1995లో ప్రాజెక్టు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి రూపాయలు మంజూరు చేసిందని, 2009లో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి 136కోట్లు మంజూరు చేస్తూ జీవో 1076ని విడుదల చేశారని వై.ఎస్.ఆర్ మరణంతో ఈ ప్రాజెక్టు మూలన పడిందన్నారు. ఇప్పుడు హఠాత్తుగా 17 మే2025న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 98ద్వారా మున్నేరు ప్రాజెక్టు నిర్మాణానికి రూ.162.54కోట్లు కేటాయించిందని ఈ ప్రాజెక్టును సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పాలేరు లింకు కెనాల్‌కు అనుసందానం చేసి 10టిఎంసిల నీటిని పాలేరు రిజర్వాయర్‌కు తరలించనున్నట్లు తద్వారా ఆ రిజర్వాయర్ క ఇంద ఉన్న 2.54లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారన్నారు. ఎలాంటి సాగునీటి వసతులు లేక ఇబ్బందులు పడుతున్న ఈ ప్రాంత ప్రజలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్ల వస్తాయని డీపీఆర్ కూడా పెట్టిన ప్రభుత్వం రీడిజైన్‌లో గార్ల,బయ్యారం మండలాలను తొలగించి సుదూర ప్రాంతాలకు గోదావరి జలాలను తీసుకెళ్తూ ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ నీటిని పాలేరుకు తీసుకెళ్లాలనే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మున్నేరు ప్రాజెక్టు నీటిని గార్ల, బయ్యారం, డోర్నకల్ తదితర పరివాహాక ప్రాంత అవసరాలకు కేటాయించాలని, మున్నేరు జలాల రక్షణ కోసం ఐక్య పోరాటాలకు ముందుకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, సీపీఎం జిల్లా నాయకులు మండ రాజన్న, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాత గణేష్, మాస్‌లైన్ మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యనారాయణ, టీడీపి మండల నాయకులు నామ బాబురావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భీముడు నాయక్, ఆయా పార్టీల నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, మోకాళ్ల మురళీకృష్ణ, గుగులోతు సక్రు, ఎనుగుల ఐలయ్య, నంబూరి మధు తదితరులు మాట్లాడారు. అనంతరం మున్నేరు ప్రాజెక్టు జలాల రక్షణ క్సోం ఐక్య ఉద్యమానికి పూనుకోవాలని తీర్మాణాన్ని ఆమోదించారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు


## త్యాగానికి ప్రతీక మోహర్రం

*బయ్యారం,జూలై6,ప్రభాతవార్త:*



దయ, కరుణ, శాంతికి ప్రతీక మోహర్రం అని కాంగ్రెస్ నాయకులు, సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మోహర్రం సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ అలైహిస్సలాం బలిదానానికి గుర్తుగా నిర్వహించుకునే ఈ మోహర్రంను ముస్లిం సోదర,సోదరిమణులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. మోహర్రం స్ఫూర్తిగా మానవతావాదానికి పునరంకితం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు

*బయ్యారం,జూలై6,ప్రభాతవార్త:*



స్వాతంత్ర్య సమరయోధులు, దేశ మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి కాంగ్రెస్ నాయకులు సూరం సుధాకర్‌రెడ్డి ఘన నివాళులు అర్పించారు. దేశానికి వారు అందించిన సేవలు నిరుపమానమన్నారు. జగ్జీవన్‌రాం ఆశయ సాధనకై పునరంకితం కావడమే మనం అర్పించే ఘన నివాళి అని పెర్కొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

### -ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



ఈ నెల 8న మహబూబాబాద్ జిల్లాకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కు రానున్న నేపథ్యంలో ఆదివారం బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, జిల్లా డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిలు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే నివాసంలో మున్సిపాలిటి కేంద్రంలోని ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావోచ్చని అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ నియోజవకర్గంలో 90శాతానికి పైగా కౌన్సిలర్ స్థానాల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందే విధంగా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉపముఖ్యమంత్రి బహిరంగ సభకు అధికంగా జన సమీకరణ చేయాలని జిల్లా నాయకులకు, పట్టణ నాయకులకు, మాజీ ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ, మండల, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబును తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై6,ప్రభాతవార్త:*




మహబూబాబాద్ పట్టణంలో ఒక చిన్న పిల్లవాడు ఏడుస్తూ తిరుగుతుండడంతో పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న హోంగార్డు రామకృష్ణ ఏడుస్తున్న పిల్లవాన్ని పట్టణ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లాడు. విచారించి పిల్లవాడి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు టౌన్ పోలీస్ స్టేషన్‌కు రాగా మహబూబాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ సమక్షంలో హోంగార్డు పిల్లవాన్ని తల్లిదండ్రులకు అప్పగించాడు. దీంతో విది నిర్వహణతో పాటు సామాజిక బాధ్యతను ప్రదర్శించిన హోంగార్డు రామకృష్ణను సిఐ మహేందర్ ప్రత్యేకంగా అభినందించారు.

## పని గంటల పెంపు ఉత్తర్వులను రద్దు చేయాలి

*మహబూబాబాద్ టౌన్,జూలై6,ప్రభాతవార్త:*



రాష్ట్రంలో పనిగంటల పెంపు ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని సీఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పెరుమాళ్ల జగన్నాథం భవన్‌లో ఆకుల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోపిడి చేసేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని గంటలను పెంచిందన్నారు. కార్మిక వర్గం లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడుతున్న సమయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడువడం పట్ల బూర్జువా పాలకుల ఆలోచన దోరణి తేటతెల్లమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక ఉత్తర్వులను రద్దుచేయాలని లేనియెడల కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కుమ్మరికుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, కందునూరి శ్రీనివాస్, దుండి వీరన్న, పొతుగంటి మల్లయ్య, తాడబోయిన శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.


## వృద్ధాశ్రమంలో అన్నదానం

*వైరా,జులై06,ప్రభాతవార్త:*

వృద్ధులకు తోడ్పాటును అందిస్తున్నామని వాసవి క్లబ్ జిల్లా అధికారి పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. గొల్లపూడి వృద్ధాశ్రమం నందు క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు అధ్యక్షతన వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెనుగొండ ఉపేంద్రరావు మాట్లాడుతూ గుట్టబడి పాఠశాల నందు ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న యాస కృష్ణకుమారి తండ్రి లక్ష్మీనరసయ్య ఐదో వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమని ఆయన అనాననరు. ఈ కార్యక్రమంలో మైలవరపు శ్రీనివాసరావు, గుండెల శరణ్, తాడికొండ రాము, యాస కృష్ణకఉమారి, కొణతం రాజారావు, బండారు కృష్ణారావు, మొరివెట్టి జనార్ధన్, శ్రీను, నరేష్, సైదమ్మ, ఆశ్రమ నిర్వాహకులు నర్సింహారావు, కవిత తదితరులు పాల్గొన్నారు.

## చేతన ఫౌండేషన్ అధ్యక్షునికి విశిష్ట సేవాపురస్కారం

*బయ్యారం,జూలై6,ప్రభాతవార్త:*



ఉత్తర అమెరికా తెలుగు సంఘం(ఎన్‌ఏటిఎస్)ఆధ్వర్యంలో ఫ్లొరిడా టంపా కన్వెన్షన్ సెంటర్‌లో అంబరాన్ని తాకే విధంగా 8వ వార్షికోత్సవ వేడుకలు ఘనగా నిర్వహించారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణలో భాగంగా జరిగే ఈవెంట్‌లో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సామాజిక సేవలల్లో విశిష్ట సేవలందిస్తున్న బయ్యారం మండలానికి చెందిన చేతన గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షుడు వెనిగళ్ల రవికుమార్‌కు విశిష్ట సేవా పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ డిప్యూటి స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, పౌరసరఫరాల శాఖమంత్రి నాదేళ్ల మనోహర్, అస్యూరెన్స్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్‌లు అందజేశారు. ఈ అవార్డు రవికుమార్ నాయకత్వంలో చేతన ఫౌండేషన్ గత దశాబ్ధలుగా నిరుపేద విద్యార్థులకు విద్యాసహాయం, దివ్యాంగులకు, వృద్ధాశ్రమాలకు, అనాథశ్రయాలకు మద్ధతుగా చేపట్టిన సేవా కార్యక్రమాల పట్ల గౌరవ సూచకంగా ప్రకటించబడింది. సమాజం పట్ల వెనిగళ్ల రవికుమార్ నిబద్ధతను మెచ్చుకుంటూ పలువురు ప్రముఖులు అభింనదలు తెలిపారు.

## నేటి ప్రజావాణి రద్దు

*మహబూబాబాద్ టౌన్,జూలై6,ప్రభాతవార్త:*

నేడు మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో జరిగే ప్రజావాణిని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. జూలై 8న మంగళవారం రోజు రాష్ట ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన ఉన్న నేపథ్యంలో అధికారులందరు క్షేత్రస్థాయిలో పనుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రజల సౌకర్యార్థం వారికి ఇబ్బంది కలుగకుండా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ప్రజావాణి రద్దు విషయాన్ని గమనించి ధరఖాస్తులతో సోమవారం కార్యాలయానికి రావోద్దని కోరారు.

# ఆర్థిక పెరుగుదల ప్రధాని మోడీ తోనే సాధ్యం

**చేనేత సంఘం ఎన్నికలు నిర్వహించాలి**

**బిజెపి మాజీ ఎమ్మెల్యే శ్రీరాములు**

*తొర్రూరు జూలై 6 ప్రభాత వార్త*



భారతదేశ ఆర్థిక ఎదుగుదల ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే,బిజెపి చేనేత సెల్ జాతీయ నాయకులు వన్నాల శ్రీరాములు అన్నారు. భారతదేశ 2014 ముందు ఆర్థిక ఎదుగుదలలో 11వ ర్యాంకు, రెండేళ్ల క్రితం 5వ ర్యాంకు, ఈ ఏడాది 4వ ర్యాంకు రాబోయే రోజుల్లో 3వ ర్యాంకుతో నిజమైన ప్రగతి జరుగుతుందన్నారు. దేశంలో 85 కోట్ల మందికి కేంద్ర ప్రభుత్వం ప్రతినెల ఒక్కొక్కరికి 6 కేజీల బియ్యం ఉచితంగా అందిస్తుందని, రైతులకు 6 వేలు అందించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందన్నారు. కాంగ్రెస్ 75 ఏళ్లలో కాశ్మీర్ ను టెర్రరిస్టు క్యాంపుగా మార్చి లక్షలమంది హిందువులు ఆచారాలను చంపారని విమర్శించారు. మోది వచ్చిన తర్వాత ఆర్టికల్ 370 ను రద్దు చేయడంతో వేలకోట్లు అభివృద్ధి జరిగిందన్నారు. 25 నిమిషాలలో ఏడు టెర్రరిస్టుల క్యాంపులను ధ్వంసం చేయించిన ఘనత మోడీకే దక్కిందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ తగ్గిందని వాపోయారు. రాష్ట్రంలో చేనేత సంఘం ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు, మండల ప్రధాన కార్యదర్శులు నడిగడ్డ సందీప్, వప్పుశెట్టి సంతోష్, గంధం రాజు, బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్, కందగట్ల సోమశేఖర్, కుమ్మరికుంట్ల శివ, కుమ్మరికుంట్ల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే మా ప్రభుత్వ ధ్యేయం

**అర్హుల ఎంపికలో పారదర్శకత ఉండాలని అధికారులను కోరిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**పట్టణంలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ**

*ప్రభాత వార్తా సుబేదారి:*





నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలనేది ప్రజా ప్రభుత్వ సంకల్పం అని ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు ఆదివారం రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 52 వ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ (రాం నగర్) ఇందిరమ్మ లబ్దిదారుల ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ (ముగ్గు పోసి) చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇళ్లు మంజూరు చేయగా ఇంకా అర్హులు ఉంటే మరిన్ని ఇళ్లను తీసుకువస్తానని తెలిపారు. అర్హుల ఎంపికలో అధికారులు పారదర్శకత పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా ఎంపిక చేయాలని కోరారు. పూర్తి స్థాయి పట్టణ ప్రాంతంగా ఉన్న వరంగల్ నియోజకవర్గంలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ జాప్యంగా ఉందని అధికారులు మరింత వేగవంతం చేయాలని కోరారు. అర్హత ఉండి ఇందిరమ్మ ఇళ్ల విషయంలో దళారులని నమ్మవద్దని సూచించారు. పనలేని ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వం చేస్తున్న పనులకు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని విద్యారంగంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో నూతన విద్యావిధానం అమల్లోకి తీసుకురావాలని 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేస్తే వ్యతిరేకిస్తున్న నేతలకు ప్రజలు బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే కోరారు. దశాబ్ద కాలంగా అభివృద్ధి నోచుకొని నియోజకవర్గంలో ఒక్కొక్కటిగా అన్నిరంగాల్లో అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, బంక సంపత్ యాదవ్ నాయకులు సుగుణాకర్ రెడ్డి, బాలు నాయక్, రాములు, దేవేందర్ రెడ్డి, మోహన్ నాయక్, వీరు ,సాయి మరియు కాలనీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్సు ఉపాధ్యాయులకు అటల్ టింకరింగ్ లాబరేటరీ నిర్వహణపై శిక్షణ

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూలై 6 :*

హనుమ కొండ జిల్లాలోని 13 పి.ఎం.శ్రీ ఉన్నత పాఠశాలల కు మంజూరైన అటల్ టింకరింగ్ లేబరేటరీల నిర్వహణ కోసం త సోమ, మంగళ వారములలో హసన్ పర్తి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు నిర్వహించనున్నట్టు హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి.వాసంతి తెలిపారు. భీమదేవరపల్లి లోని తెలంగాణ గురుకుల పాఠశాల, ధర్మసాగర్ మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ధర్మసాగర్, ఆయినవోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒంటిమామిడిపల్లి, కమలాపూర్ మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల కమలాపూర్, హసన్పర్తి మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హసన్పర్తి, పరకాల మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరకాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరకాల, శాయంపేట మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల మరియు తెలంగాణ సాంఘిక సంక్షేమ ఎస్.సి. బాలికల గురుకుల పాఠశాల చిట్యాల, వేలేరు మండలంలోనితెలంగాణ గురుకుల పాఠశాల వేలేరు, కాజీపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడికొండ, ఎలుకతుర్తి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఎలుకతుర్తి, హనుమకొండ మండలంలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాల హనుమకొండ, పాఠశాలలో నుండి పంపాల్సిన ముగ్గురు ఉపాధ్యాయులలో మొదటి ప్రాధాన్యతగా భౌతిక శాస్త్ర విషయ బోధకులు, రెండవ ప్రాధాన్యత గణితశాస్త్ర విషయ బోధకులు, ముగ్గురు ఉపాధ్యాయులు లభించని యెడల మూడవ ప్రాధాన్యతగా జీవశాస్త్ర విషయ బోధకులను శిక్షణ కోసం పంపాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ శిక్షణకు గుణాత్మక విద్య కోఆర్డినేటర్ డా. బందారు మన్మోహన్ కోర్స్ డైరెక్టర్ గా, జిల్లా సైన్స్ అధికారి ఎస్. శ్రీనివాస స్వామి సమన్వయ కులుగా వ్యవహరించ నుండగా కేంద్రీయ బండార్ సంస్థ నుండి రిసోర్స్ పర్సన్ ఈ. అన్వేష్ హాజరు కానున్నారు. కావున శిక్షణలో పాల్గొనే ఉపాధ్యాయులు ఉదయం 9:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ప్రాంగణంలో ఉండుటకై సమయపాలన పాటించాలని తెలియజేశారు.

# తొర్రూరు వార్త

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఆర్ఎస్పీ మద్దతు

*పర్వతగిరి, జూలై 6, ప్రభాతవార్త*



దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఆర్ఎస్పీ మద్దతు ప్రకటిస్తున్నట్లు రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోడి ప్రభుత్వం గత 11 సంవత్సరాల నుండి కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా అనేక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా కార్మిక వర్గానికి తీరని ద్రోహం మోడి ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. మోడీ పాలన పెట్టుబడి కార్పోరేట్ సంస్థలకు అనుకూలమైన విధానాలను రూపొందిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ ఆదానీ అంబానికి అమ్మేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు మోడి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదని కార్మికుల హక్కుల సాధన కోసం రైతుల సంక్షేమం కోసం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి మోడి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా అన్ని జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెను ఈ నెల 9న జయప్రదం చేయాలని సంఘటిత అసంఘటిత కార్మికులు, కర్షకులు, ఉద్యోగస్తులు మేధావులు విద్యావంతులు విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

*తొర్రూరు జూలై 6 ప్రభాతవార్త*

బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి వేడుకలను ఆదివారం మండలంలోని పాలకేంద్రం సెంటర్ లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు. దళితరత్న సోమారపు ఐలయ్య అధ్యక్షత జరిపారు. ఈ సందర్భంగా దళిత రత్న గుండాల నర్సయ్య, తొర్రూరు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య లు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఎంతో చురుకైన పాత్ర వహించి ఉద్యమంలో పాల్గొన్నారని, భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో అనేక శాఖలను 30 సంవత్సరాల పైగా సేవలు చేసి ఈ దేశానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చారని అన్నారు. దళిత బహుజనుల హక్కుల కొరకు చట్టసభలలో ఎన్నో పోరాటాలు చేసి ఉద్యమాలు చేసి హక్కులను కాపాడారని, దళిత బహుజనుల రాజ్యాధికార దిశగా పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు బత్తుల యాకయ్య, టియుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధారావత్ కిషన్ నాయక్, వివిధ సంఘాలు, పార్టీల నాయకులు రాయిశెట్టి వెంకన్న, పోసాని సంతోష్, రాయిశెట్టి ఉపేందర్, బంధు వెంకన్న, కుంట కుమ్ము బిక్షపతి, ఈదురు రమేష్, గుండాల రంజిత్, ప్రవీణ్ కుమార్, మంద యాకమల్లు, బచ్చలి వెంకన్న, బంధు వెంకన్న, దండే నర్సయ్య, బంధు రాములు, వడ్లకొండ ఐలయ్య, బందు రాము తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి



*గూడూరు, జూలై 6, ప్రభాతవార్త*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు పని చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. గూడూరులో ఆదివారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి కొరకు కట్టుబడి పని చేస్తున్నదన్నారు. ఇందిరమ్మ రాజ్యస్థాపన దిశగా కృషి చేస్తున్నదన్నారు. ప్రభుత ్వం అన్ని వర్గాల కొరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి, చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. పదేళ్లలో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిన బిఆర్ఎస్‌పార్టీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అర్థంలేని విమర్శలు చేస్తున్నదన్నారు. నియోజకవర్గంలోని కేసముద్రం మండలంలో, మున్సిపాలిటీ పరిధిలో రూ. 300ల కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఈనెల 8న రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభకు గూడూరు మండలం నుండి కూడా పార్టీ శ్రేణులు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, చంటి స్వామి, నరేష్‌రెడి ్డ తదితరులు పాల్గొన్నారు.




## అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం

*గూడూరు, జూలై 6, ప్రభాతవార్త*



మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచలో ఆదివారం సంభవించిన అగ్నిప్రమాదంలో చేరాల సోమయ్యకు చెందిన పెంకుటిల్లు దగ్ధమైంది. విద్యుత్ షార్ ్టసర్క్యూట్ కారణంగా ఈ అగ్నిప్రమాదం సంభించినట్టు గ్రామస్తులు చెబుతున్నారు. ఇంటిలో నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల వారు మంటలను ఆరే ్ప ప్రయత్నం చేసారు. మంటల్లో ఇల్లు పూర్తిగా కాలిపోగా ఇంట్లో ఉన్న ఫర్నిచర్, వస్తువులు, ఇతర సామాగ్రి కూడా కాలి బూడిదయ్యాయని, ఈ ప్రమాద సంఘటన వల్ల రూ.8 లక్షల మేర నష్టం వాటిల్లిందని గ్రామస్తులు తెలిపారు. భాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## తొలిఏకాదశి బోనాల సందడి

*గూడూరు, జూలై 7, ప్రభాతవార్త*

తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో బోనాల సందడి నెలకొంది. ప్రతి సంవత్సరం ఉగాది తర్వాత వచ్చే తొలిఏకాదశి వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లోని రైతు కుటుంబాలు ఘనంగా జరుపుకోగా గాజులగట్టు, బొల్లెపెల్లి, పొనుగోడు, పట్టణ శివారులోని గొల్లగూడెం గ్రామాలలో యాదవ కుటుంబాలు నిర్వహించిన బోనాల వేడుకతో ఈ పండుగ మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రతి తొలిఏకాదశి నాడు కురుమ కుటుంబాల ఆధ్వర్యంలో వారి కుల దైవమైన బీరప్ప, కామరావతిదేవి, మహంకాళి దేవతలకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగిస్తారు. ఈ క్రమంలో మండలంలో కురుమ కుటుంబాలు అధికంగా ఉన్న గాజులగట్టు, పొనుగోడు, బొల్లెపెల్లి, గొల్లగూడెం గ్రామాల్లో ఆదివారం తొలిఏకాదశి సందర్భంగా బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఇళ్లల్లో పవిత్రంగా తయారు చేసిన ప్రసాదాలతో



బోనమెత్తిన మహిళలు బీరన్న గుడికి వెళ్లి అక్కడ దేవతలకు నైవేద్యాలను సమర్పించారు. కురుమల ఆచారం ప్రకారం బండారి బొట్టు పెట్టుకొని దేవతలకు మొక్కుకున్నారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాలకు చెందిన కుల పెద్ద మనుషులు పాల్గొనగా గాజులగట్టు గ్రామంలో కురుమసంఘం జిల్లా అధ్యక్షుడు చీర అశోక్ పాల్గొన్నారు.

## డిఆర్‌సేల్స్‌డిపో సేల్స్‌మన్ మృతి

*గూడూరు, జూలై 6, ప్రభాతవార్త*



గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో గూడూరులో నిర్వహిస్తున్న సేల్స్ డిపోలో సేల్స్ మన్‌గా విధులు నిర్వహిస్తున్న గూడూరుకు చెందిన రాయపురపు సారయ్య (45) ఆదివారం మృతి చెందాడు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సారయ్య ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇంటికి చేరుకున్న తర్వాత ఆదివారం మృతి చెందాడు. కాగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన స్థానిక నాయకులతో పాటు ఆయన బంధువులు, మిత్రులు సారయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## గూడూరులో ఎస్‌ఎంముఖర్జీ జయంతి

*గూడూరు, జూలై 6, ప్రభాతవార్త*



జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకను బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి చెల్పూరు వెంకన్నలతో పాటు పార్టీ నాయకులు రాంబాబు, మల్లయ్యగౌడ్, లక్ష్మణ్, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగు బార్ దగ్గర నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత

*జులై 6, ప్రభాతవార్త,*



హనుమకొండ టౌన్ :నయీమ్ నగర్ ఏరియాలోని రంగు బార్ దగ్గరలో గోడిశాల మహేందర్ అనే వ్యక్తి తన కిరాణా షాపులో అక్రమంగా నిషేధిత పొగాకు ఉత్పత్తులను నిల్వ ఉంచి అమ్ముతుండగా హన్మకొండ పోలీసు వారు పట్టుకున్నారు, అతని వద్దనుండి సుమారు 4500 రూపాయల విలువగల నిషేధిత పొగ ఉత్పత్తులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది అని హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. గోడిశాల మహేందర్ ను పట్టుకున్న ఎస్ఐ కిషోర్ ని సిఐ అభినందించారు. నిషేధిత వస్తువులు ఎవరు అమ్మ రాదని, ఒక వేళ ఎవ్వరైనా అమ్మిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలకు స్వస్తి పలకాలి

*గూడూరు, జూలై 6, ప్రభాతవార్త*



దేశంలోని మోడీ ప్రభుత్వం అమలు చేయ చూస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి పానుగంటి నర్స య్య అన్నారు. గూడూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం అమలు చేయనున్న లేబర్ కోడ్‌లు యజమానులకు రక్షణగా, కార్మికులకు శిక్షలుగా ఉన్నాయని విమర్శించారు. పెట్టుబడిదారులు పేదల శ్రమ దోపిడి చేసే విధంగా చట్టాలను మారుస్తున్నారని అన్నారు. తమ హక్కుల కొరకు పోరాటాలు చేసే రైతులు, విద్యార్థులు, కార్మికులపై కేసులు పెడుతూ జైళ్లకు పంపుతున్నారని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సమ్మెను ఈ ప్రాంతంలో కూడా జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఎఐసిటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇ ప్రియాంక, ఎం మొగిలితో పాటు బానోతు లాలు, అర్కాల స్వామి, జాటోతు మొగిలి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మహాసభకు తరలివెళ్లాలి

*గూడూరు, జూలై 6, ప్రభాతవార్త*

ఈనెల 8న కేసముద్రంలో జరగనున్న కాంగ్రెస్ మహాసభకు కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు పెద్దెత్తున తరలివెళ్లాలని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి కోరారు. గూడూరులో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ సభ విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నాఉ. ఈ సమావేశంలో పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, వైస్‌చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఎండి యాకుబ్‌పాషా, కన్నబోయిన వెంకన్న, పెసరి శివ, వెంకట్‌రెడ్డి, శివకృష్ణలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమం రద్దు

*ప్రభాతవార్త సుబేదారి:*

సోమవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించే స్నాతకోత్స వానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# భద్రంగా " మన జిల్లాలో మన నీరు" ..!



- భూగర్భ జలాల వృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలి
- ఇంకుడు గుంతలే ఇంటి చెరువులు
- అధికారులు అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

భూగర్భ జలాల వృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని, ఇది ఒక సామాజిక బాధ్యతగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో స్వచ్ఛమైన గాలికోసం విరివిగా మొక్కలను పెంచుతు అలాగే వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు మన జిల్లా మన



నీరు అనే బృహత్తర కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శ్రీకారం చుట్టారు. కలెక్టర్ మాట్లాడుతూ చుక్కనీరు వృధాకాకుండా తక్కువ ఖర్చుతో ప్రతీఇల్లు, గ్రామ, మండల, జిల్లా కార్యాలయాల్లో ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టాలని వివిధ శాఖల వారీగా లక్ష్యం నిర్దేశించారు. ఒకప్పుడు వారసత్వ సంపదగా భూములు ఆస్తులు ఉండేవని, కానీ ఇప్పుడు గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, కలుషితంలేని నీరు అందించాలిసిన అవసరం ఏర్పడింది ఆరోగ్యంగా ఉండాలంటే మన చుట్టూ పచ్చదనం ఉండాలన్నారు. ఆ పచ్చదనం కోసం ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందని, ఇందులో భాగంగా జిల్లాలో 30లక్షల మొక్కలను నాటే లక్ష్యంగా పెట్టుకొని విజయవంతంగా జరిగేందుకు వివిధ శాఖల అధికారులు కార్యాచరణ రూపొందించారన్నారు. పచ్చదనంవల్ల వర్షపాత నమోదులో కూడా విపరీతమైన మార్పులు ఉంటాయన్నారు.తాగు, సాగు కు నీరే మూలాధారమని, దీనిని దృష్టిలో పెట్టుకొని వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వర్షపు నీరు వృధాకాకుండా ప్రతి బొట్టు భూమికి ఇంకాలి అనే లక్ష్యంతో తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపట్టామన్నారు.ప్రతీఇంటిలో కనీసం ఒక ఇంకుడు గుంత, అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, ఆసుపత్రుల్లో ఎక్కడ వీలుంటే అక్కడ ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.ఈ నిర్మాణల వల్ల భూగర్భ జలాలు పెరగడం వల్ల భవిష్యత్తులో తాగు, సాగు నీటి కొరత ఉండదని,భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ఉండాలంటే ఇంకుడు గుంతలు ఒకటే మార్గం అన్నారు. వీటి ద్వారా ప్రతి నీటి బొట్టును వృధా కాకుండా భూమిలోకి ఇంకెలా చేయగలం తద్వారా బావులు, బోర్లలో నీరు నిల్వఉంటుందన్నారు.ఒక మొక్కను నాటితే వృక్షమై ఫలాలను ఏ విధంగా ఇస్తుందో ఒక ఇంకుడు గుంతను నిర్మిస్తే అది పరోక్షంగా, ప్రత్యక్షంగా, మన భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్తులో గాలి, నీరు కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడదు ఇందుకోసం జిల్లాలోని అన్ని శాఖల అధికారులని అప్రమత్తం చేసి 5వేల ఇంకుడు గుంతల నిర్మాణాన్ని లక్ష్యంగా ఇవ్వడం జరిగిందన్నారు.ఈ ఇంకుడు గుంతల నిర్మాణాలలో గ్రామపంచాయతీ సిబ్బంది పాత్ర కీలకం అన్నారు. గ్రామాలలో వృధాగా ఉండే బండ రాళ్ళ, శిథిలావస్థ భవనాల నుండి తొలగించిన సెమెంట్ దిబ్బలను గ్రామపంచాయతీ కి సంబంధించిన ట్రాక్టర్ల తో వాటిని గుంతల వద్దకు తీసుకొచ్చి ఉపయోగించాలన్నారు. అతి తక్కువ ఖర్చుతో నిర్మించే వీటి వల్ల భవిష్యత్‌లో చాలా ప్రయోజనాలు చేకూరుతాయన్నారు.ఈ మేరకు గ్రామ, మండల, జిల్లా అధికారులు విస్తృతంగా కృషి చేస్తున్నారన్నారని, వారందరికీ నా అభినందనలు అని తెలిపారు.ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇంకుడు గుంతల ఆవశ్యకతను తెలుసుకొని ప్రతిరోజు ఇండ్లలో వృధాగా పోయే నీటిని భూగర్భంలోకి ఇంకెలా ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తయ్యాక మన జిల్లాలో మన నీరు భద్రంగా భూగర్భంలో ఉంటుందన్నారు.

**- నీటిసమస్య ఎదుర్కొనేందుకు ఇంకుడుగుంత నిర్మించాలి..: మాధురి షా (జడ్పీసీఈవో)**

ప్రతీఇంట్లో నిత్యం దైనందిన కార్యక్రమాలు, అవసరాలకు ఉపయోగించే నీటికన్నా వృథాగా పోయే నీరే ఎక్కువ. ఈ క్రమంలో వృథా నీటిని ఒక చోటికి చేర్చితే భవిష్యత్ తరాలకు నీటి సమస్య తలెత్తకుండా ఉంటుంది. భవిష్యత్‌లో రానున్న నీటి సమస్యను ఎదుర్కొనేందుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలి.ఆరుబయట, ఇళ్ల ప్రహరీ లోపల, బోర్ల చుట్టు పక్కల ఇంకుడు గుంతల నిర్మాణం చేపడితే భూగర్భజలం పెరుగుతుంది. ఏటేటా తగ్గిపోతున్న భూగర్భ జలమట్టం వృద్ధికి ఇంకుడుగుంతలే శరణ్యం.

**- ఇంకుడుగుంతలతో ఎన్నో ప్రయోజనాలు..: బి.రవీందర్ (జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి)**

ఇంకుడు గుంత నిర్మాణం అనగానే చిన్న విషయం లాగా భావిస్తారు కానీ దాని వల్ల ప్రయోజనాలు ఎన్నోఉంటాయి. ప్రతీచిన్న పనిఎంతో మేలు చేస్తుంది. అలాగే ఈ ఇంకుడు గుంత నిర్మాణం కూడా అంతే. ఒకప్పుడు కాకతీయులు నిర్మించిన కాలువలు అని మనం చెప్పుకుంటున్నాం.అలాగే భవిష్యత్‌లో మన



పిల్లల మనుగడకు ఈ ఇంకుడు గుంతల వల్ల చాలా ప్రయోజనం ఉంది.ఇంత మంచి కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వామ్యం చేసిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు.

**- ఎవరిఇళ్లలో వారు ఇంకుడుగుంత నిర్మించుకోవాలి..: సంపత్‌కుమార్ (జనగామ ఎంపీడీవో)**

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశాల మేరకు మండలంలోని 21 గ్రామపంచాయతీలో



పంచాయతీ సెక్రటరీల ద్వారా నీరు వృధాకాకుండా ఎక్కడ నీరు అక్కడే ఇంకే విధంగా నిర్మాణం చేపట్టాము. ఇప్పటివరకు 25శాతం టార్గెట్ పూర్తి అయ్యింది. గ్రామ ప్రజలు కూడా ఎవరింటి వద్ద వాళ్ల ఇంకుడు గుంత నిర్మించుకోవాలి.

**- భవిష్యత్‌లో ఇంకుడుగుంతల విలువ అందరికి అర్థం అవుతుంది..: రఘురామకృష్ణ(ఎంపీడీఓ, లింగాలఘణపురం)**

ప్రతీగ్రామానికి 25 చొప్పున మండలంలోని 21 గ్రామాల్లో ఇంకుడు గుంత నిర్మాణాలు ప్రారంభించాము.దీనివల్ల ఏ గ్రామంలో అయితే నీరు వృధాగా పోతుందో.. అదే గ్రామంలో అక్కడే భూమిలోకి ఇంకెలా చేయడం వల్ల భూగర్భ జలనీటిమట్టం పెరిగే అవకాశం ఉంటుంది. గ్రామంలో అందుబాటులో ఉండే పెద్దరాళ్ళను, కూలిపోయి ఉన్న ఇళ్ల వద్ద నిరూపయోగంగా ఉన్న దిబ్బేలను గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ల ద్వారా తీసుకొస్తున్నాం. భవిష్యత్‌లో వీటి విలువ అందరికి అర్థం అవుతుంది.

# తెలంగాణ గళమై నినదించిన నాయకుడు ప్రణయన్న

ప్రణయ భాస్కర్ ఆశయ సాధనలో ముందుకెళ్తున్నాం

మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

జూలై 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

మాజీ మంత్రివర్యులు, తెలంగాణ ఉద్యమకారులు, మాజీ శాసనసభ్యులు దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి వర్ధంతి సందర్భంగా పలు కార్యక్రమాల్లో దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొనడం జరిగింది. బాలసముద్రం బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం లోదాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా మొదట వారి





చిత్రపటానికి పూల వేసి నివాళులు అర్పించారు.ప్రణయ్ భాస్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూఅనునిత్యం ప్రజల పక్షంగా పోరాడిన నేత ప్రణయన్న అని కొనియాడారు.అసెంబ్లీ సాక్షి గా తెలంగాణ వాణి ని వినిపించిన తెలంగాణ బిడ్డ, ఓరుగల్లు ముద్దుబిడ్డ ప్రణయ్ భాస్కర్ గారిని గుర్తు చేశారు.ప్రణయ్ భాస్కర్ ఆశయ సాధనలో ముందుకెళ్తున్నామని అన్నారు.తెలంగాణపై ఆంక్షలు, నిర్బంధాలు కొనసాగుతున్న సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎలుగెత్తిన నికార్సైన తెలంగాణ ఉద్యమకారుడు ప్రణయ్ అన్న అని దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. వారు చూపిన బాటలోనే నడుస్తూ... స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో రాజీనామాకు సైతం వెనకాడకుండా పోరాటం చేయడం జరిగింది. మలిదశ ఉద్యమాన్ని విజయతీరాలకు చేర్చిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ప్రణయ్ అన్న సేవలను కొనియాడారని గుర్తు చేశారు.తెలంగాణ ప్రజలకు రుణపడి, ఉమ్మడి జిల్లా వరంగల్ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తామని సందర్భంగా తెలుపుతున్నాను అని అన్నారు. అనంతరం ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా.... పద్మాక్షమ్మ గుట్ట వద్ద ఉన్న లెప్రస్ కాలనీ, కుమార్ పల్లి మార్కెట్, ఫాతిమానగర్ దగ్గర ఉన్న హౌస్ ఆఫ్ జాయ్, వడ్డేపల్లి చౌరస్తాలోని ప్రణయ్ మార్గ వద్ద, వడ్డేపల్లిలోని ప్రణయ్ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. పండ్లు, ఆహార పదార్థాలు అందజేశారు.